మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 11 బుధవారం | డిసెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 86
Navabhoomi daily fallows..




# మోహన్‌బాబు దాష్టీకం

- జల్‌పల్లి మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత..
- మరోసారి మనోజ్‌పై, మీడియాపై దాడి
- టీవీ-9 విలేఖరిపై విచక్షణారహితంగా దాడి
- తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన రంజిత్
- మరికొంత మంది జర్నలిస్టులకు కూడా గాయాలు
- మోహన్‌బాబు ఇంటి ముందు జర్నలిస్టుల ఆందోళన
- విచారణకు రావాలంటూ తండ్రీ కొడుకులకు సీపీ నోటీసులు
- గన్ లైసెన్స్ రద్దు చేసి,స్వాధీనం చేసుకున్న పోలీసులు
- సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామంటూ
- మనోజ్‌కు హితవు పలుకుతూ మోహన్‌బాబు ఆడియో రిలీజ్

"మనోజ్.. భార్య మాటలు విని మోసపోతున్నవ్"

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

మరోసారి మంచు మనోజ్‌పై మోహన్ బాబు దాడి చేశారు. మనోజ్ పైనే కాకుండా ఈసారి మీడియాపై కూడా విచక్షణారహితంగా మోహన్ బాబు దాడి చేశారు. అయ్యప్ప మాలలో ఉన్న ఓ విలేఖరి దగ్గర నుండి మౌక్ లాక్కొని అతనిపై దాడి చేశారు. దీంతో ఒక్కసారిగా మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.

%మరోసారి మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. మంచు మనోజ్, మౌనికలను మోహన్ బాబు ఇంటి సెక్యూరిటీ అడ్డుకుని గెట్లు వేయడంతో.. వారిద్దరూ గెట్లను బద్దలు కొట్టి మరీ లోనికి ప్రవేశించే ప్రయత్నం చేయగా.. సెక్యూరిటీతో మనోజ్ వాగ్వాదానికి దిగారు. విష్ణు తరపు బౌన్సర్లు మనోజ్ దంపతులను అడ్డుకోగా.. పోలీసులు ఆ బౌన్సర్లను బయటికి పంపించేసినట్లుగా తెలుస్తోంది. ఈలోపు ఈ ఘటనను కవరేజ్ చేస్తున్న మీడియాపై ఒక్కసారిగా మంచు మోహన్ బాబు విరుచుకుపడ్డారు. కొన్ని కెమెరాలను ధ్వంసం చేశారు. అంతేకాదు, మనోజ్ పై కూడా ఆయన దాడి చేసినట్లుగా తెలుస్తోంది. దీంతో ఒక్కసారిగా మోహన్ బాబు ఇంటి వద్ద యుద్ధ వాతావరణం నెలకొంది.

# రేషన్ కార్డులతో ఆర్థిక భారం

- సుప్రీం సీరియస్-కేంద్రానికి కీలక సూచన..!
- ఉచిత రేషన్ ఇచ్చే బదులు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు, కేంద్రానికి సూచన
- భారీ స్థాయిలో ఉచిత రేషన్ అందిస్తూ పోతే
- రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల జారీని కొనసాగిస్తాయి
- 90 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇవ్వాలా?సుప్రీం ప్రశ్న



2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ కార్డుల జారీపై దాఖలైన ఓ పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది. పేద ప్రజలకు వివిధ రాష్ట్రాలు ఉచితంగా కార్డులు జారీ చేస్తుంటే కేంద్రం రేషన్ ఇవ్వడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం తీరుపై స్పందించిన సుప్రీంకోర్టు.. కీలక సూచన చేసింది. ఇకపై దానిపై దృష్టిపెట్టాలని సూచించింది. దీంతో కేంద్రం, రాష్ట్రాలూ ఇరుకునపడ్డాయి. పేద ప్రజలకు ఉచిత రేషన్ ఇచ్చే బదులు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ఇవాళ కేంద్రానికి సూచించింది. ప్రజలకు ఉచిత రేషన్ అందించడం కొనసాగించడం వల్ల ప్రభుత్వాపై ఆర్థిక భారం పడుతుందని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. భారీ స్థాయిలో ఉచిత రేషన్ అందిస్తూ పోతే రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టడానికి రేషన్ కార్డుల జారీని కొనసాగిస్తాయని, ఎందుకంటే ధాన్యాలను అందించే బాధ్యత కేంద్రంపై ఉందని వారికి తెలుసని వ్యాఖ్యానించింది. "ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటా: సమంత" ఆహార భద్రత చట్టం కింద కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ పై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఉచిత రేషన్ అందించమని రాష్ట్రాలను అడిగితే, వారిలో చాలా మంది ఆర్థిక సంక్షోభాన్ని ఉటంకిస్తూ తాము చేయలేమని చెబుతారని తెలిపింది. అందువల్ల మరింత ఉపాధిని సృష్టించడంపై దృష్టి పెట్టాలని సుప్రీం కోర్టు సూచించింది. కేంద్రం రేషన్ ఇస్తుంటే దాని కోసం కేవలం రాష్ట్రాలు మాత్రమే కార్డుల జారీకి ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందా అని కోర్టు ప్రశ్నించింది. 2013లో తెచ్చిన జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం ప్రస్తుత 80కోట్ల మంది పేదలకు గోధుమలు, బియ్యంతో సహా ఉచిత రేషన్‌ను కేంద్రం పంపిణీ చేస్తోందని,

# తెలంగాణాలోనూ రేషన్ మాఫియా?

- ఏపీలోనే కాదు..తెలంగాణలోనూ రేషన్ మాఫియా
- రేషన్ షాపుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేయడం, రీసైకిలింగ్ చేసి పక్కరాష్ట్రాల ద్వారా విదేశాలకు పంపుతున్నట్లు వినికిడి
- లారీల ద్వారా రేషన్ బియ్యాన్ని కాకినాడ,విశాఖ పోర్టులకు తరలింపు
- టాస్క్‌ఫోర్స్,పౌరసరఫరాల శాఖ దాడులు నామమాత్రమే..

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ మాఫియా రెచ్చిపోతుంది. మొన్నటికి మొన్న కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యాన్ని సీజ్ చేసిన ఘటన మర్చిపోకముందే తాజాగా విశాఖపట్నం రేషన్ బియ్యం పట్టుబడింది. విశాఖపట్నం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేయగా 483 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి ప్రత్యేక బృందాలు సీజ్ చేశాయి. ఏపీలోనే కాదు తెలంగాణాలోనూ రేషన్ మాఫియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే కాదు తెలంగాణ రాష్ట్రంలోనూ రేషన్ దందా యదేచ్ఛగా సాగుతుంది. గ్రామం, పట్టణం, నగరం అన్న తేడా లేకుండా రేషన్ మాఫియా రెచ్చిపోతుంది. రేషన్ షాపుల నుంచి అక్రమ దందా చేసే వారికి రేషన్ బియ్యం చేరుతుంది. ఇక రైస్ మిల్లులను సైతం రేషన్ బియ్యాన్ని రీసైకిల్ చేసి యదేచ్ఛగా దందా సాగిస్తున్నారు. లారీల ద్వారా రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు కాకినాడ విశాఖ పోర్టులకు తరలిస్తున్నారు. "బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. ఏపీకి

# ఏపీలో డీజీపీ రేసు మొదలు

- ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీకాలం నెలాఖరు వరకే
- కొత్త డీజీపీ ఎంపికపై కసరత్తు షురూ..సీనియర్ల పేర్ల పరిశీలన
- సీనియర్ల జాబితాలో ఎవరున్నారనే దానిపై ఉత్కంఠ
- సీనియార్టీ ప్రకారం వెళ్లాలంటే హరీశ్‌కుమార్ గుప్తాకు ఛాన్స్



అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీలో త్వరలో కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం డీజీపీగా ఉన్న ద్వారకా తిరుమలరావు పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపికపై కసరత్తు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అయితే జాబితాలో ఎవరున్నారనే దానిపై మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. కీలకమైన డీజీపీ పదవి కోసం ప్రభుత్వం పలువురు సీనియర్ అధికారుల పేర్లను మాత్రం పరిశీలిస్తోంది. ఏపీలో ఈ కొత్త ఏడాదిలో కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం డీజీపీగా ఉన్న ద్వారకా తిరుమలరావుకు ఎన్నికల తర్వాత అవకాశం ఇచ్చిన కూటమి సర్కార్.. పొడిగింపు ఇచ్చే అవకాశాలు లేవని తెలుస్తోంది. దీంతో ఆయన స్థానంలో మరో కొత్త డీజీపీ రావడం ఖాయంగా కనిపిస్తోంది. గతంలో సీఎస్ లకు పదవీకాలం పొడిగింపులు ఇచ్చిన ప్రభుత్వాలు.. డీజీపీల పదవీకాలాన్ని మాత్రం ఎప్పుడూ పొడిగించలేదు. దీంతో కొత్త డీజీపీ రాక తప్పేలా లేదు. ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం నియమించిన ద్వారకా తిరుమల రావు విషయంలో సీఎం చంద్రబాబు విశ్వాసం ఉంటే మాత్రం ఆయనకు పొడిగింపు కోరే అవకాశం కూడా లేకపోలేదు. ఎందుకంటే కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పరపతి నేపథ్యంలో సీఎం చంద్రబాబు కోరితే డీవోపీటీ ద్వారకా తిరుమలరావుకు పొడిగింపు అవకాశం ఇస్తుంది. అయితే ప్రస్తుతానికి మాత్రం ద్వారకా తిరుమలరావు రిటైర్మెంట్ తేదీ ఖరారైంది.

# హోం..విద్యాశాఖ!?

- నాగబాబుకు మంత్రి పదవి ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన
- నాగబాబుకు ఏ శాఖ ఇస్తారా అన్నదానిపై చర్చలు
- ప్రస్తుత హోంమంత్రి అనిత ఫెయిల్ అయినట్లు పవన్ భావన
- హోంమంత్రిత్వ శాఖ ఇచ్చే అవకాశముందన్న ప్రచారం
- దుందుడుకు స్వభావమున్న నాగబాబుకు హోం ఇస్తే వివాదాల మయమే
- ఉన్నత విద్యాశాఖ ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్న సీఎం



అమరావతి-నవభూమిబ్యూరో

హోం మంత్రిగా నాగబాబు? ఆ అవకాశం ఎంత? తనకు కేటాయించిన శాఖ ద్వారా సమాజంలో మార్పు తేవాలన్న తపన నాగబాబులో ఎక్కువని ఆయనతో సన్నిహితంగా ఉండేవారు చెబుతారు. రాజ్యసభ సభ్యుడిగా మెగా బ్రదర్ నాగబాబుకు సీటు కన్ఫర్మ్ అన్న మాట బలంగా వినిపించినప్పటికీ.. సాంకేతిక అంశాలతో పాటు.. ఇతర అంశాల నేపథ్యంలో ఆయన్ను రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసేందుకు అవకాశం దక్కని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఏపీ మంత్రిగా నాగబాబును ఎంపిక చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకోవటం.. అధికారికంగా ప్రకటన వెలువడటం లాంటివి వేగంగా జరిగిపోయాయి. ఇప్పుడు అందరు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశం.. నాగబాబుకు ఏ మంత్రిత్వ శాఖల్ని అప్పజెబుతారు? అని. మెగా అభిమానులు మాత్రం నాగబాబును హోం శాఖను కట్టబెడితే బాగుంటుందన్న మాట బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర హోం మంత్రి అనిత మీద డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల్ని గుర్తు చేస్తున్నారు. హోం మంత్రిగా వంగల పూడి అనిత ఫెయిల్ అయినట్లుగా పవన్ భావిస్తున్నారని.. అందుకే తన సోదరుడికి ఆ పదవిని ఇప్పించుకుంటారన్న మాట బలంగా వినిపిస్తోంది. అయితే.. లాజికల్‌గా చూసినా హోం మంత్రి పదవిని నాగబాబుకు అప్పజెప్పేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా ఉంటారా? అన్నది సందేహమే. కారణం.. వెనుకబడిన కులాలకు చెందిన మహిళ కావొచ్చు.. ఆచితూచి అడుగులు వేయాల్సిన హోం శాఖను నాగబాబుకు ఉండే ఆవేశానికి సూట్ కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికి తోడు అనిత స్థానంలో నాగ బాబును నియమిస్తే.. పార్టీ వర్గాలకు తప్పుడు సంకేతాలు వెళ్లే వీలుందన్న మాట వినిపిస్తోంది. అందుకే.. కీలకమైన శాఖల్లో ఏదో ఒక దానిని కట్టబెట్టే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లుగా తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాలనుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. సామాజిక అంశాలతో ముడి పడి ఉండే శాఖను ఇచ్చే వీలుందని తెలుస్తోంది. అతడే తనకు కేటాయించిన శాఖ ద్వారా సమాజంలో మార్పు తేవాలన్న తపన నాగబాబులో ఎక్కువని ఆయనతో సన్నిహితంగా ఉండేవారు చెబుతారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ తరహాలో శాఖను అప్ప జెప్పే వీలున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఇప్పటికే కేటాయించిన శాఖలను తీసి నాగబాబుకు అప్పజెప్పే కన్నా.. మంత్రులకు కేటాయించని శాఖల్లో కొన్నింటిని నాగబాబుకు అప్పజెప్పే వీలున్నట్లు చెబుతున్నారు. మరి.. ఈ అంచనాల్లో ఏది నిజమవుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# స్టాక్‌మార్కెట్‌లో నష్టం రావడంతో ఆత్మహత్యాయత్నం

- మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామానికి చెందిన శివప్రసాద్ కుటుంబం ఆత్మహత్యాయత్నం
- స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి భారీ ఎత్తున నష్టపోయాడు..
- ఉద్యోగం కోసం హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగం దొరక్క సొంతూరికి
- కిరాణాషాపు పెట్టి మళ్లీ అప్పులు చేసి స్టాక్ మార్కెట్లో పెట్టుబడి
- మళ్లీ నష్టపోవడంతో పురుగుల మందు తాగిన కుటుంబం
- శివప్రసాద్ పరిస్థితి విషమం..ఎంజీఎంలో చికిత్స

2

మంచిర్యాల-నవభూమిబ్యూరో

ఈ మధ్య స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా కరోనా టైమ్ నుంచి డీ మ్యాట్ ఖాతాలు భారీగా ఓపెన్ చేస్తున్నారు. భారీ లాభాలు వస్తాయని చాలా మంది ఎలాంటి అవగాహన లేకుండా పెట్టుబడి పెడుతున్నారు. ఇలా కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. ఇన్ట్రా డే, ఆప్షన్స్ ట్రేడింగ్ పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారు. ముఖ్యంగా



# ఆర్జీవీకి బెయిల్

- ఆర్జీవీకి బిగ్ రిలీఫ్... హైకోర్టులో కీలక పరిణామం!
- మొత్తం మూడు కేసుల్లోనూ ముందస్తు బెయిల్ మంజూరు
- మొత్తం 8 కేసులు వివిధ ప్రాంతాల్లో ఆర్జీవీపై నమోదు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఇటీవల... ఆర్జీవీని అరెస్ట్ చేస్తున్నారని.. ఆయన కోసం గాలిస్తున్నారని మీడియాలో చాలా కథనాలు వైరల్ గా మారాయి. సినిమా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ - ఏపీ పోలీసులు అనే వ్యవహారం గత కొన్ని రోజుల క్రితం వరకూ తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇటీవల... ఆర్జీవీని అరెస్ట్ చేస్తున్నారని.. ఆయన కోసం గాలిస్తున్నారని మీడియాలో చాలా కథనాలు వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో ఆర్జీవీకి భారీ ఊరట లభించింది. అవును... ఆంధ్రప్రదేశ్ లో తనపై నమోదైన కేసులకు

2



సంబంధించి ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు

# కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సీఎం
- 1999 నుంచి 2004 వరకు కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎస్ఎం కృష్ణ
- 2004 నుంచి 2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు
- అలాగే 2009 నుంచి 2012 వరకు విదేశాంగ మంత్రిగా పనిచేసిన ఎస్ఎం కృష్ణ

2

బెంగుళూరు-నవభూమిబ్యూరో

కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న తన స్వగృహంలో మంగళవారం తెల్లవారుజామున 2:45 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు.



ఎస్ఎం కృష్ణ 1999 నుంచి 2004 వరకు కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే 2009 నుంచి 2012 వరకు మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం లో విదేశాంగ మంత్రిగా కూడా పనిచేశారు.

ఇక రాష్ట్ర రాజధాని బెంగళూరును టెక్ క్యాపిటల్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. బెంగ

# 'మంచు' ఫ్యామిలీలో మాజీ మంత్రి వేలు?

- మంచు మంటల వెనుక కేంద్రస్థానం ఆళ్లగడ్డ
- ఇక్కడి మాజీ మంత్రి జోక్యంతోనే పంచాయతీలు
- ఆస్తులు పంచుకోవాలన్న ప్రతిపాదన ఇక్కడి నుంచే..
- సొంతంగా వ్యాపారం చేసుకోవాలన్న ఆలోచన
- దీనిని వ్యతిరేకిస్తున్న మోహన్‌బాబు
- విష్ణుతో వైరం..భవిష్యత్తులో పంపకాలతో ఇక్కట్లు

2

కర్నూలు-నవభూమిబ్యూరో



ప్రస్తుతం రచ్చకెక్కిన నటుడు మంచు మోహన్ బాబు కుటుంబ వివాదాలపై కర్నూలు జిల్లాలో చర్చ జరుగుతోంది.పస్తుతం రచ్చకెక్కిన నటుడు మంచు మోహన్ బాబు కుటుంబ వివాదాలపై కర్నూలు జిల్లాలో చర్చ జరుగుతోంది. వాస్తవానికి సినీ రంగానికి చెందిన మోహన్‌బాబు కుటుంబ వివాదంపై ఇండస్ట్రీలో చర్చ జరగాలి.



# గ్రామాల్లో రెవెన్యూ కేంద్రాలు ఏర్పాటు చేయాలి: విమలక్క



**హైదరాబాద్-నవభూమి:** ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అరుణోదయ తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. ప్రైవేట్, అసైన్డ్, ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్, భూదాన భూముల జాబితాను ప్రకటించాలని ఆమె కోరారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం రాత్రి రాష్ట్ర రైతాంగ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ భూస్వాములు, పాలకులు, మాఫియాలు, గ్రామస్థాయి పాలక పార్టీల నాయకులు ప్రభుత్వ, అసైన్డ్ భూములను అప్పనంగా కాజేసేందుకే ధరణిని తీసుకొచ్చార న్నారు. బినామీ ఆస్తులను కాపాడుకునేందుకే ఆర్ఎస్ ప్రవీణ్ తాపత్రయం..గ్రామాల్లో ప్రతి సంవత్సరం భూముల లావాదేవీలు, కొనుగోలు, అమ్మకాలు, మార్పుల వివరాల పోస్టర్లను అతికించాలన్నారు. భూముల యాజమాన్య మార్పులు ఏవైనా వాటి నిజనిర్ధారణకు గ్రామ ప్రజాసభల వేదికను ప్రామాణికంగా తీసుకునే పద్ధతిని ప్రవేశపెట్టాలన్నారు. గ్రామ గ్రామాన రైతు కూలీలు కౌలుదారుల పోరాట జెండా ఎగరవేయాలన్నారు. కార్యక్రమంలో పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ బాబురావు, ఆచార్య కట్టబవంతరెడ్డి, సామాజిక విశ్లేషకుడు దొంతి నరసింహారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగన్న, పీఆర్పీపీఎస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ చెక్కులు.. ఫోర్జరీ సంతకాలు.. ఎన్నారైని నిండా ముంచిన బ్యాంకు అధికారులు



**హైదరాబాద్-నవభూమి:** నకిలీ చెక్కులు, ఫోర్జరీ సంతకాలతో ఓ ఎన్నారైని బ్యాంకు అధికారులు నిండా ముంచేశారు. ఖాతాదారుడికి తెలియకుండానే రూ.6.5కోట్లు కొట్టేశారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనపై కోర్టు ఆదేశాలతో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఆస్ట్రేలియా న్యూసౌత్ వేల్స్, సిడ్నీ క్యాకర్స్ హిల్, లవర్ గ్రోవ్‌డ్రైవ్‌లో నివాసముండే పరితోష్ ఉపాధ్యాయ్‌కు యాక్సిస్ బ్యాంక్ బేగంపేట బ్రాంచ్‌లో 2017 నుంచి ఖాతా ఉన్నది.బ్యాంకు సీనియర్ పార్టనర్ వెంకటరమణ, ఉద్యోగులు సురేఖ, హరి విజయ్, శ్రీదేవి, రఘుతో కలిసి ఆయన ఖాతాలోని డబ్బులను కాజేసేందుకు పథకం రచించారు. నకిలీ చెక్కులు తయారు చేసి, దానిపై సంతకాలు ఫోర్జరీ చేసి ఖాతాదారుడికి తెలియకుండానే రూ.6.5కోట్లు డ్రా చేసుకున్నారు.అక్టోబర్ 21న యాక్సిస్ బ్యాంకులోని ఖాతాను మూసివేసినట్టుగా మెయిల్ రావడంతో పరితోష్ కంగుతిన్నాడు. విచారించగా 42 నకిలీ చెక్కులతో డబ్బులు దోచుకున్నట్టు గుర్తించాడు. ఈ విషయంపై బ్యాంకు సీఈవోను సంప్రదించగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఎఫ్ఐఆర్ నమోదు, కోర్టు రిఫర్ కేసు అయినా నెల రోజుల వరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## తెలంగాణలో మరో తొమ్మిదేళ్లు ప్రజాపాలన ఖాయం..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో మరో తొమ్మిదేళ్ల పాటు కాంగ్రెస్‌నేతృత్వంలోని ప్రజాపాలన కొనసాగి తీరుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బడంగ్‌పేట్‌లోని గ్రీన్‌రిచ్ ఎవెన్యూలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సోనియా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌పాలనలో రాష్ట్రం అప్పులకుప్పగా మారితే కాంగ్రెస్ ప్రభు త్వం అప్పులను అధిగమిస్తూ దశలవారీగా ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, నరహరిగౌడ్, రమేశ్‌గౌడ్, మనోహర్, శ్యాంసుందర్‌రెడ్డి, కొండా శ్రావణ్‌కుమార్, రమాకాంత్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.మల్లాపూర్‌లో..ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా టీపీసీసీ కార్యదర్శి వై.అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ చౌరస్తాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ నిజమైన ప్రజా పాలన అందిస్తున్నదని, గత పాలకుల అవినీతి కారణంగా రాష్ట్రం అప్పులపాలయిందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి, అచ్చన శ్రీనివాస్, కృష్ణ, పుట్టగల్ల జగన్, జంగయ్య, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీధర్, మహ్మద్‌బామ్, యూసుఫ్ పటేల్ పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన కోడిగుడ్ల ధరలు



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ మహానగరంలో కోడి గుడ్డు ధర అమాంతంగా పెరిగింది. ప్రస్తుతం ఒకొక్క కోడిగుడ్డు రూ. 7 ధర పలుకుతోంది. మరికొద్ది రోజుల్లో క్రిస్మస్, కొత్త సంవత్సరం వేడుకలు ప్రారంభం కానున్నాయి. దీంతో కేక్?లకు భారీ డిమాండ్ ఏర్పడనుంది. ఇక వీటి తయారీలో కోడిగుడ్డను విరివిగా వినియోగిస్తారు. దీంతో కోడి గుడ్ల రేట్లు భారీ పెరిగాయి. నిన్న మొన్నటి వరకు ఒక్కో కోడిగుడ్డు ధర రూ. 5 లేదా రూ. 6 మధ్య ఉండేది. 100 కోడిగుడ్ల ధర.. హెూల్ సేల్?గా రూ. 540 లేదా అంతకంటే తక్కువగా ఉండేది.
అలాగే షాపుల్లో రూ. 6గా ఉండేది. కానీ కోడిగుడ్ల ధర మాత్రం ఇటీవల భారీగా పెరిగింది. క్రిస్మస్, కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలోనే కోడిగుడ్డు ధర ఇంతలా పెరిగిందనే అభిప్రాయం అయితే సర్వత్ర వ్యక్తమవుతోంది. ఇక హెూల్ సేల్ మార్కెట్?లో 100 కోడిగుడ్ల ధర.. రూ. 620 ఉంది. అయితే రిటైల్ వ్యాపారులు మాత్రం 100 కోడిగుడ్లను రూ. 650కి విక్రయిస్తున్నారు.
అదే విధంగా రిటైల్ మార్కెట్?లో మాత్రం 100 కోడిగుడ్ల ధర.. రూ. 700కి చేరుకుంది. సూపర్ మార్కెట్ లో వీటి ధర మరింత భారీగా పెరిగింది. ఒక్కో గుడ్డు ధర రూ. 10 మేర విక్రయిస్తున్నారు. మరోవైపు నేషనల్ ఎగ్ కో ఆర్డినేటడ్ కమిటీ (ఎన్ఈసీసీ) మాత్రం ఒక్కో గుడ్డు ధర రూ. 6.20గా నిర్ణయించింది.

## ఆయిల్ పామ్ పంటపై అధికారులు దృష్టి సారించండి: మంత్రి



**హైదరాబాద్-నవభూమి:**మార్చి 2025 నాటి కల్లా లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ పథకాల అమలను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యాన, వ్యవసాయ, మార్కెటింగ్ పథకాల అమలు, అధికారుల పనితీరుపై సచివాలయంలో రాష్ట్రస్థాయి అధికారులతో మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు జారీ చేశారు. కాగా, పథకాల పురోగతిపై తుమ్మలకు అధికారులు పలు నివేదికలు సమర్పించారు. వాటిని పరిశీలించిన మంత్రి.. ఈ ఏడాది రైతులకు మరింత లబ్ధి చేకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్నదాతలకు యంత్రపరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించి వారి వృద్ధికి సహకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతన్నలకు చేయూత నిచ్చి పంటల దిగుబడి పెంచే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రాథమిక సహకార సంఘాల బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.
వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి రూపాయినీ పూర్తిస్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను పునరావృతం కానివ్వొద్దని స్పష్టం చేశారు. అన్నదాతలకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని ఆయన చెప్పుకొచ్చారు. ప్రజాపాలనలో అన్నదాతలు సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ మేరకు రైతన్నలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఉద్యాన, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులకు మంత్రి తుమ్మల చెప్పారు.

## బినామీ ఆస్తులను కాపాడుకునేందుకే ఆర్ఎస్ ప్రవీణ్ తాపత్రయం..




**హైదరాబాద్-నవభూమి:** బీనామీ పేర్ల మీద ఉన్న కోట్లాది రూపాయల ఆస్తులను కాపాడుకునేందుకే బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తాపత్రయ పడుతున్నారని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ధీరజ్‌రెడ్డి, జంగయ్య యాదవ్, కార్పొరేటర్ రంగానర్సింహగుప్తా, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌లు అన్నారు. ఆర్‌కేపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీనామీలపేరిట కోట్లాది రూపాయల ఆస్తులను కూడబెట్టుకున్నారని వాటిని కాపాడుకునేందుకే హనుమయ్య వ్యక్తిగత విషయానికి రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు.
అనేక మంది పెద్దపెద్ద కాంట్రాక్టర్లను బ్లాక్‌మెయిల్ చేస్తున్న హనుమయ్య బీఆర్ఎస్ నాయకుడే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బినామీ అని అన్నారు. మర్రిగూడ మండలం కుదాబక్షిపల్లి గ్రామంలో సుమారు 750 ఎకరాల స్థలం, యాదాద్రి జిల్లా రాజపేట మండలంలో సుమారు 90 ఎకరాల స్థలం హనుమయ్య అతని కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్నాయని తెలిపారు. ఆయా భూములు కూడా దళితులను, గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి, మోసం చేసి లాక్కున్నారని ఆరోపించారు.
హనుమయ్య భూములు లాక్కోవడంతో కొందరు ఆత్మహత్య కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బినామీ కావడం వల్లే హనుమయ్య అతని కుటుంబ సభ్యుల పేరిట వందలాది ఎకరాల స్థలాలు ఉన్నాయన్నారు. ధీరజ్‌రెడ్డి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించి హనుమయ్యకు తనతో నేరుగా ఎలాంటి సంబంధం లేదన్నారు. రెండు రోజుల క్రితం హనుమయ్య తన అనుచరులతో కలిసి మా కార్యాలయానికి వచ్చి నాపై దాడికి పాల్పడ్డారని తెలిపారు.
అనేకసార్లు హనుమయ్య నాకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. వ్యాపార లావాదేవిలకు సంబంధించిన విషయంలో ప్రవీణ్‌కుమార్ ఆగమేఘాల మీద వచ్చి తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తు తన బినామీలను కాపాడుకోవడానికి తాపత్రయపడుతున్నారని చెప్పారు. పోలీసు ఉన్నతాధికారిగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ నిజానిజాలు తెలుసుకోకుండానే కేవలం బినామీల పేరిట ఉన్న ఆస్తులను కాపాడుకోవడం కోసం మాత్రమే ప్రయత్నిస్తు న్నారని ఆయన ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణలకు సంబంధించి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానన్నారు.

# మోహన్‌బాబు దాష్టీకం

(1వపేజీ తరువాయి)మోహన్ బాబు విచక్షణా రహితంగా చేసిన దాడితో.. ఆ ప్రదేశంలోని చాలా మంది గాయపడినట్లుగా సమాచారం.

**మోహన్ బాబు ఇంట్లోని పని మనిషి ఏం చెప్పిందంటే..**

మంచు మనోజ్ గేట్లు తన్నుకుంటూ లోపలికి వెళ్లగా.. అతని వెంట మీడియా కూడా మోహన్ బాబు ఇంట్లోకి వెళ్లింది. అయితే ఓ విలేఖరి దగ్గర మైక్ లాక్కున్న మోహన్ బాబు.. ఆ విలేఖరిపై విచక్షణా రహితంగా దాడి చేశారు. పైగా ఆ విలేఖరి అయ్యప్ప మాలలో ఉన్నారు. అయ్యప్ప మాలలో ఉన్న విలేఖరిపై దాడి.. ఇప్పుడు మరింత హాట్ టాపిక్‌గా మారింది. ఇది మరింతగా రచ్చ అయ్యే అవకాశం లేకపోలేదు.
మరోవైపు "నా పిల్లలకి..నా ఫ్యామిలీ జోలికి వస్తే నేను ప్రైవేట్ కంప్లయింట్ వేస్తాను.. మీరు న్యాయంగా చెయ్యండి.. దెబ్బలు మనోజ్ గారి మీద పడ్డాయ్.. కానిస్టేబుల్స్ మా సెక్యూరిటీని పంపించేశారు.." అంటూ మౌనిక మాట్లాడుతో న్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మొత్తంగా అయితే మంచు ఫ్యామిలీలో పెద్ద యుద్ధమే నడుస్తోంది.


**మోహన్ బాబు, విష్ణు, మనోజ్ లకు రాచకొండ సీపీ నోటీసులు**

మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో ప్రముఖ నటుడు మోహన్ బాబుకు రాచకొండ సీపీ సుధీర్ బాబు నోటీసులు జారీ చేశారు. రేపు ఉదయం గం.10.30కు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. మంచు మనోజ్, మంచు విష్ణులకు కూడా విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేశారు. మరోవైపు, రాచకొండ పోలీసుల ఆదేశాల మేరకు మోహన్ బాబు, మంచు మనోజ్ లైసెన్స్ డ్ తుపాకులను ఫిలింనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, తన ఇంటి వద్ద జర్నలిస్టుల మీద మోహన్ బాబు దాడి చేసినట్లుగా ఉన్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

**కాంటినెంటల్ ఆసుపత్రిలో చేరిన మోహన్ బాబు**

నటుడు మోహన్ బాబు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చేరారు. ఆయనకు ఆసుపత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తన పెద్ద కొడుకు మంచు విష్ణుతో కలిసి ఆయన కాంటినెంటల్ ఆసుపత్రికి వెళ్లారు. మరోవైపు, జర్నలిస్టులపై మోహన్ బాబు దాడిని నిరసిస్తూ పలువురు జర్నలిస్టులు కాంటినెంటల్ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణాలోనూ రేషన్ మాఫియా?



(1వపేజీ తరువాయి)భారీ హెచ్చరిక" తెలంగాణా రేషన్ మాఫియాపై ఫోకస్ ఏది? రేషన్ మాఫియాను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్, పౌరసరఫరాల శాఖలు దాడులు నామమాత్రంగా సాగుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట పట్టుబడుతున్న రేషన్ బియ్యం పోగా భారీగా సాగే దందా అధికారుల కనుసన్నలలోనే సాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానూ రేషన్ మాఫియా రెచ్చిపోతున్న వేళ తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దందా పైన పెద్దగా దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదు. ఏపీని మించి తెలంగాణా లోనూ రేషన్ దందా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంత పెద్ద ఎత్తున రేషన్ దందా సాగుతుందో, అంతే స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో కూడా రేషన్ దందా సాగుతున్నా పట్టించుకున్న నాథుడు లేదు. ఇక తాజాగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం ఏన్గల్ గ్రామం వద్ద ఉన్న రైస్ మిల్లుకు తరలిస్తున్న బియ్యాన్ని టాస్ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. మొత్తం 240 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి నమోదు చేశారు. చిన్న చిన్న కేసులు చేసి మమ అంటున్న అధికారులు ఇక మక్తల్ పట్టణ శివారులోను బొలెరో వాహనంలో తరలిస్తున్న బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ తాజాగా భారీగా రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. లారీలో తరలిస్తున్న 285 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని చెక్పోస్ట్ వద్ద తనిఖీలలో భాగంగా పట్టుకున్నారు. ఇక తాజాగా హనుమకొండ లోను పక్కదారి పడుతున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. "మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమైన రేవంత్ సర్కార్! " చంద్రబాబు తరహాలో రేవంత్ కూడా దృష్టి సారిస్తారా? అయితే ఇవన్నీ చిన్న స్థాయిలో జరుగుతున్న దందా మాత్రమే.. ఇంతకు మించి రేషన్ మాఫియా పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో కూడా దందా చేస్తోంది. దీనిపైన కూడా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలని ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం రేషన్ మాఫియా పై ఉక్కు పాదం మోపటానికి ఏ విధంగా ప్రయత్నం చేస్తుందో అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## స్టాక్‌మార్కెట్‌లో నష్టం రావడంతో ఆత్మహత్యాయత్నం

(1వపేజీ తరువాయి)తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా డబ్బులు పోగొట్టుకున్నారు. సోషల్ మీడియాలో టిప్స్ తీసుకుని పెట్టుబడి పడుతున్నారు. కొంత మంది అప్పులు చేసి మరీ స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెడుతున్నారు. తాజాగా ఓ వ్యక్తి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో వారి కుటుంబం ఆత్మహత్యా యత్నం చేసింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామానికి చెందిన శివప్రసాద్ యువకుడు సోషల్ మీడియాలో స్టాక్ మార్కెట్ పై యాడ్స్ చూశాడు. స్టాక్ మార్కెట్ లో భారీగా లాభాలు వస్తాయని అపోహతో భారీగా పెట్టుబడి పెట్టిన లాస్ అయ్యాడు. దీంతో ఉద్యోగం కోసం హైదరాబాద్ కు వచ్చాడు. అయితే ఎక్కడ ఉద్యోగం లభించకపోవడంతో ఇంటికి వెళ్లాడు. ఇంటి వద్ద కిరాణ షాపు నడుపుతున్నాడు. ఈ క్రమంలోనే అప్పులు చేసి మళ్లీ స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టాడు. అయితే మళ్లీ నష్టపోయినట్లు తెలిసింది. అప్పులు ఇచ్చిన వారు తిరిగి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో ఏం చేయాలో అర్థం కానీ ఆ కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసుకుంది. తండ్రి మొండయ్య, తల్లి శ్రీదేవి, చెల్లి చిట్టితో కలిసి శివప్రసాద్ పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు వారిని మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారిలో శివప్రసాద్ ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు తెలిసింది. సరైన అవగాహన లేకుండా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టొద్దని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో చూసి పెట్టుబడి పెట్టడం ప్రమాదకరమని అన్నారు. గతంలో కూడా స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి నష్టపోయిన వారు చాలా మందే ఉన్నారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ఏపీలో డీజీపీ రేసు మొదలు

(1వపేజీ తరువాయి)బట్టి చూస్తే పొడిగింపు కష్టమే అంటున్నారు. గత ఎన్నికల సమయంలో డీజీపీగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని ఈసీ తప్పించింది. ఆయన స్థానంలో హరీష్ కుమార్ గుప్తాకు అవకాశం ఇచ్చారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఆయన్ను తప్పించి ద్వారకా తిరుమలరావుకు ఛాన్స్ ఇచ్చింది. ఒకవేళ ద్వారకా తిరుమలరావును పొడిగించకపోతే మాత్రం హరీష్ కుమార్ గుప్తాకు అవకాశం దక్కనుంది. ఎలాగో ఈసారీ సీనియార్టీని చూసే హరీష్ కుమార్ గుప్తాను అప్పట్లో డీజీపీగా నియమించింది. దీంతో చంద్రబాబు కూడా సీనియార్టీ ప్రకారం వెళ్లాలనుకుంటే గుప్తాకు మరో ఛాన్స్ దక్కనుంది.

## కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత

(1వపేజీ తరువాయి)ఊరును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత ఆయనదే. కాగా, ఎస్ఎం కృష్ణ కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలోనే ఇటు ఉమ్మడి ఏపీకి చంద్రబాబు సీఎంగా ఉన్నారు. ఈ ఇద్దరు నేతలు పోటీపడి మరీ ఇరు రాష్ట్రాలను అభివృద్ధిపథంలో నడిపించారు. బెంగళూరును ఎస్ఎం కృష్ణ టెక్ క్యాపిటల్‌గా మారిస్తే, హైదరాబాద్‌ను చంద్రబాబు టెక్ హబ్‌గా తీర్చిదిద్దారు.
ఎస్ఎం కృష్ణ 1932 మే 1న మాండ్య జిల్లాలోని సోమనహళ్లిలో జన్మించారు. మొదటి నుంచీ కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న ఆయన తన రాజకీయ జీవితం చివర్లో బీజేపీలో చేరారు. కాగా, 1962లో మద్దూరు అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి కర్ణాటక అసెంబ్లీ సభ్యుడిగా మారడంతో ఆయన రాజకీయ జీవితం ప్రారంభమైంది.
ఎస్ఎం కృష్ణ మైసూరులోని మహారాజా కళాశాల నుండి పట్టభద్రుడ య్యాడు. ఆ తర్వాత బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాల నుంచి న్యాయ పట్టా పొందారు. అనంతరం ఆయన డల్లాస్‌లోని సదరన్ మెథడిస్ట్ విశ్వవిద్యాలయం, జార్జ్ వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో చదువుకోవడానికి అమెరికా వెళ్లడం జరిగింది.

## ఆర్జీవీకి బెయిల్

(1వపేజీ తరువాయి)హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు... సోమవారం (ఈ నెల 9) వరకూ అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించింది! దీంతో... అసలు ఆ కేసు విషయంలో ఏమి జరిగింది.. మధ్యలో మీడియా ఎలా నడిపింది..అంటూ ప్రెస్ మీట్ పెట్టారు ఆర్జీవీ. ఈ క్రమంలో తాజాగా మరోసారి భారీ ఊరట లభించింది. ఇందులో భాగంగా.. తాజాగా ఆర్జీవీ పిటిషన్ పై విచారిం చిన హైకోర్టు మొత్తం మూడు కేసుల్లోనూ ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా... 'వ్యూహం' సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై ఆర్జీవీ అసభ్యకర పోస్టులు పెట్టారని, అందువల్ల తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పలువురు పోలీస్ స్టేషన్స్ లో ఫిర్యాదులు చేశారు. దీంతో... సుమారు ఎనిమిది ప్రాంతాల్లో ఇలాంటి కేసులు నమోదైనట్లు చెబుతున్నారు. దీంతో... పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణకు రావాలని ఆర్జీవీకి నోటీసులు ఇచ్చారు. దీంతో.. తనపై నమోదైన కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వలని కోరుతూ రామ్ గోపాల్ వర్మ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో... తాజాగా ఆర్జీవికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## రేషన్ కార్డులతో ఆర్థిక భారం


(1వపేజీ తరువాయి)సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. అయినా కోటి మందిని ఈ పథకం నుంచి మినహాయించారని పిటిషనర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తెచ్చారు. వలస కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ దాఖలైన ఈ పిటిషన్‌ను కోర్టు సమీక్షించింది. తదుపరి విచారణను వచ్చే జనవరి 8కి వాయిదా వేసింది.

## 'మంచు' ఫ్యామిలీలో మాజీ మంత్రి వేలు?

(1వపేజీ తరువాయి)అయితే.. అనూహ్యంగా కర్నూలులో దీనిపై ఆసక్తికర చర్చ సాగుతోంది.ఇప్పటి వరకు మంచు కుటుంబం ఉమ్మడిగానే ఉంటోంది. మోహన్‌బాబు, ఆయన ఇద్దరు కుమారులు, కుమార్తె కలిసి ఉంటున్నారు. ఒకే పొయ్యి.. ఒకే ఇల్లు కాన్సెప్టుతో మోహన్‌బాబు కుటుంబం నివసిస్తోంది. సినిమాలు, షూటింగులు ఉన్నా.. ఇంటి నుంచే అందరూ.. వెళ్తారు. వస్తారు. చెన్నై, తిరుపతి, హైదరాబాద్, బెంగళూరు సహా.. పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున నివాసాలు కూడా ఉన్నాయి. అలాంటి కుటుంబంలో తొలిసారి ఆస్తుల వివాదం తెరమీదికి వచ్చింది. గతంలో ఎప్పుడూ.. ఆస్తుల కోసం వివాదాలు పడకపోవడం.. ఇప్పుడు వివాదాలు రోడ్డెక్కడం.. ఆసక్తిగా మారాయి. మంచు మనోజ్.. తనపై భౌతిక దాడి జరిగిందని ఆరోపిస్తూ.. తండ్రిపై ఫిర్యాదు చేశారు. ఇక, తనకు భద్రత లేకుండా పోయిందని, తన ఆస్తులను కూడా కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని మోహన్‌బాబు ఎదురు ఫిర్యాదు చేశారు. కట్ చేస్తే.. అసలు ఈ వివాదానికి ఆళ్లగడ్డ కేంద్రంగా చోటు చేసు కున్న అంశాలు ఉన్నాయన్నది టాలీవుడ్ టాక్. భూమా మౌనికరెడ్డిని ప్రేమించి వివాహం చేసుకున్న మంచు మనోజ్.. ఇటీవలే తండ్రి అయ్యారు. అయితే.. కర్నూలు కేంద్రంగా వ్యాపారాలు చేయాలని.. దీనికి సంబంధించి ఆస్తులు పంచుకోవాలన్న ప్రతిపాదన మాజీ మంత్రిగా ఉన్న ఒకరు.. తెరమీదికి తెచ్చారని అంటున్నారు. ఈ క్రమంలోనే తొలిసారి ఆస్తుల పంపకంపై ఏడాది కిందటే ఒక ప్రతిపాదన రాగా.. మోహన్‌బాబు తిరస్కరించారు. కానీ, భూమా మౌనిక మాత్రం.. సొంత వ్యాపారాల వైపే మొగ్గు చూపుతున్నారు. పైగా మంచు విష్ణు.. మనోజ్‌ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో.. ఇప్పుడు ఆస్తులు తీసుకోకపోతే.. ముందుందు కష్టమన్న భావన ఉంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి ఒకరు చక్రం తిప్పుతూ.. ఆస్తుల పంపకాలకు ప్రోత్సహిస్తున్నారని కర్నూలు జిల్లాలో చర్చ జరుగుతుండడం గమనార్హం. అయితే.. ఇది ఎంత వరకు వాస్తవంఅన్నది ముందుందు తెలియాల్సి ఉంది.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టులకు 50% రిజర్వేషన్

**అమరావతి, డిసెంబరు 10 నవభూమి:** వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ (ఆర్వోఆర్) అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని మార్కెట్ కమిటీ చైర్మన్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీలు నియమితులు కానున్నారు. పలువురు ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు చైర్మన్ పదవులకు రిజర్వేషన్ అమలు చేయాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం 2019లో ఇచ్చిన జీవో77 ప్రకారం చైర్మన్ పదవులను రిజర్వుడు వర్గాలకు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. ఈమేరకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా యూనిట్‌గా చైర్మన్ పదవులను 50% రిజర్వుడు వర్గాలకు కేటాయించ నున్నారు. మిగతా 50% ఇతరులకు ఇవ్వనున్నారు. మొత్తంగా మహిళలకు 50% పదవులు దక్కనున్నాయి. బీసీ, మైనార్టీలకు 29%, ఎస్సీలకు 15% , ఎస్టీలకు 6% చైర్మన్ పదవులు ఇవ్వనున్నారు.





## బీజేపీ ఎంపీపై సత్యేంద్ర జైన్ పరువునష్టం దావా



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ జనతా పార్టీ ఎంపీ బన్సూరి స్వరాజ్ పై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ క్రిమినల్ పరువునష్టం కేసు వేశారు. 2023 అక్టోబర్ 5న ఒక టీవీ ఇంటర్వ్యూలో తన పరువుకు నష్టం కలిగించేలా బన్సూరి స్వరాజ్ వ్యాఖ్యలు చేశారని, ఈ ఇంటర్వ్యూను లక్షలాది మంది చూశారని జైన్ ఫిర్యాదు చేశారు. కాగా, ఆయన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకునే విషయాన్ని డిసెంబర్ 16న నిర్ణయిస్తామని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ నేహా మిట్టల్ ప్రకటించారు. కాగా, తన ఇంటి నుంచి రూ.3 కోట్లు, 1.8 కిలోల బంగారం, 133 బంగారు నాణేలు స్వాధీనం చేసుకున్నట్టు స్వరాజ్ తప్పుడు ఆరోపణలు చేశారని జైన్ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేందుకు, రాజకీయంగా లబ్ది పొందేందుకు స్వరాజ్ ఈ ఆరోపణలు చేశారని అన్నారు. తనను అవినీతిపరుడుగా, మోసగానిగా కూడా ఆమె పేర్కొన్నట్టు తెలిపారు. రాజకీయంగా తనకు ఎలాంటి మచ్చలేదని, ఇలాంటి తప్పుడు ప్రచారంతో సమాజంలో ఒక వ్యక్తిగా, భర్తగా, తండ్రిగా, సోదరుడిగా, స్నేహితుడిగా తనకున్న ఇమేజ్‌కు భంగం కలిగిందని అన్నారు. ప్రజా ప్రతినిధిగా, వ్యక్తిగతంగా కూడా ఇలాంటి ఆరోపణలతో తన ఇమేజ్ దారుణంగా దెబ్బతింటుందని జైన్ పేర్కొన్నారు.

## ఉత్తరాదిపై చలి పంజా.. పడిపోయిన ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యాణా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలుచోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో 19.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అహ్మదాబాద్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

## శబరిమలలో వీఐపీ దర్శనంపై వివాదం.. హైకోర్టుకు వివరణ ఇచ్చిన స్పెషల్ ఆఫీసర్



**తిరువనంతపురం-నవభూమి:** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో వీఐపీ దర్శనంపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. డిసెంబర్ 5వ తేదీన శబరిమల సన్నిధానంకు నటుడు దిలీప్ వెళ్లారు. అయితే ఆ సమయంలో ఆయనకు ప్రత్యేక దర్శన వసతులు కల్పించారు. దీని వల్ల సాధారణ భక్తులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆ కేసులో హైకోర్టుకు స్పెషల్ ఆఫీసర్ వివరణ అందజేశారు. సన్నిధానం స్పెషల్ ఆఫీసర్ బిజోయ్ ఓ రిపోర్టును కేరళ హైకోర్టు సమర్పించారు. నటుడు దిలీప్ దర్శనం ఏర్పాట్లను దేవస్థానం బోర్డు చూసుకున్నట్లు ఆయన చెప్పారు. పోలీసులు ఆ ఏర్పాటు చేయలేదన్నారు. అయితే భక్తులకు దర్శనం సులభంగా కల్పించే రీతిలో తాము పనిచేస్తుంటామని సన్నిధానం వద్ద ఉన్న సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఘటన పట్ల దేవస్థానం విజిలెన్స్ ఇప్పటికే ఓ రిపోర్టును అందజేసింది. సన్నిధానం స్పెషల్ ఆఫీసర్ కూడా ఆ విషయాన్ని తన స్టేట్మెంట్‌లో తెలిపారు. నటుడు దిలీప్ దర్శనం చేసుకున్న సమయంలో జరిగిన లోపాలపై ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డును కేరళ హైకోర్టు తప్పుపట్టింది. నటుడికి ప్రిఫరెన్స్ ఇవ్వడం వల్లే సాధారణ భక్తులు సరైన రీతిలో దర్శనం చేసుకోలేకపోయినట్లు కోర్టు పేర్కొన్నది. హరివాసనం పూర్తి అయ్యే వరకు నటుడు దిలీప్ సోపానం వద్ద ఉండిపోయాడరని బెంచ్ తెలిపింది. వీఐపీ దర్శనం కోసం సాధారణ భక్తుల దర్శనం నిలిపివేయడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై వివరణాత్మక రిపోర్టును ఇవ్వాలని కోర్టు కోరింది.

## ఢిల్లీలో మళ్లీ అధ్వాన స్థితికి చేరిన గాలి నాణ్యత.. 224గా ఏక్యూఐ లెవల్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ సాధారణ స్థితికి చేరింది. గత వారం కాస్త మెరుగుపడిన వాయు నాణ్యత.. ఈ వారం అధ్వాన స్థితికి చేరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 224గా నమోదైంది. ఐటీవో ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 254గా, అలీపూర్‌లో 214గా, ఛాందినీ చౌక్ వద్ద 216, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 203గా గాలి నాణ్యత నమోదైంది. కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో మోడరేట్ కేటగిరీలో గాలి నాణ్యత సూచీ నమోదైంది. డీటీయూలో 169, లోధీ రోడ్డులో 123, నజఫ్‌గర్‌లో 142గా ఏక్యూఐ ఉంది. ఇక నిన్న ఢిల్లీలో గాలి నాణ్యత 231గా నమోదైన విషయం తెలిసిందే. గత వారం ఏక్యూఐ లెవల్స్ 200 లోపే నమోదయ్యాయి. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

## ఎడారిగా మారుతున్న పుడమి ఐక్యరాజ్య సమితి వెల్లడి

**న్యూఢిల్లీ-నవభూమి:** వాతావరణ మార్పులు, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల వల్ల భూగోళం క్రమంగా ఎడారిలా మారిపోతున్నట్టు ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. పుడమిపై గత మూడు దశాబ్దాల్లో లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతాలు పొడి వాతావరణాన్ని అనుభవించాయని, అంతకుముందు గడిచిన మూడు దశాబ్దాలతో పోలిస్తే ఇది 77% ఎక్కువని సోమవారం విడుదల చేసిన తాజా నివేదికలో యూఎన్‌సీసీడీ (యూఎన్ కన్వెన్షన్ టు కంబాట్ డెజర్టిఫికేషన్) పేర్కొన్నది. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా పొడి భూములు (డ్రైల్యాండ్స్) దాదాపు 43 లక్షల చదరపు కిలోమీటర్ల మేరకు విస్తరించాయని చెప్పింది. ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం భూమిలో డ్రైల్యాండ్స్ 40% శాతానికిపైగా ఉన్నట్టు తెలిపింది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో యూఎన్‌సీసీడీ 16వ సమావేశం సందర్భంగా ఈ నివేదికను విడుదల చేశారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను నిరోధించడంలో మానవాళి విఫలమైతే ఈ శతాబ్దం చివరినాటికి ప్రపంచంలోని తేమ ప్రాంతాల్లో మరో 3% పొడి ప్రాంతాలుగా మారుతాయని యూఎన్‌సీసీడీ హెచ్చరించింది.

# అతి చేస్తున్న బంగ్లాదేశ్.. తొలిసారి దీదీ ఫైర్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవల కాలంలో బంగ్లాదేశ్ లో చోటు చేసుకుంటున్న పరిణామాల సంగతి తెలిసిందే. షేక్ హసీనా పదవీచ్యుతి కావటం.. ఆమె భారత్ ను ఆశ్రయం కోరటం తెలిసిందే. అప్పటి నుంచి బంగ్లాదేశ్ లో భారత్ మీద కోపం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. అదే సమయంలో బంగ్లాదేశ్ లోని మైనార్టీల మీద దారుణ హింస పెరుగుతోంది. ఆ దేశంలో మైనార్టీలుగా ఉండే హిందువుల మీద.. వారి ఆస్తుల మీదా.. మహిళల మీద జరుగుతున్న దుర్మార్గాలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. వీటి మీద పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమవుతున్నా.. అలాంటి దారుణాలకు చెక్ పెట్టేందుకు ఆ దేశం ఇప్పటివరకు తీసుకున్న చర్యలు కనిపించవు. బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న దాడులపై భారత్ ఇప్పటికే తన ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచ దేశాలు ఈ వ్యవహారంపై తగిన రీతిలో స్పందించటం లేదన్న విమర్శలు పెరుగుతున్నాయి. మైనార్టీలకు ఏమైనా జరిగినంతనే చెలరేగిపోయే పశ్చిమ మీడియా సైతం బంగ్లాదేశ్ లో సాగుతున్న దాడులు.. దారుణాల మీద పెద్దగా స్పందిస్తున్నట్లుగా కనిపించదు. ఇదిలా ఉంటే.. భారత్ మీద ద్వేషాన్ని కక్కుతున్న కొందరు బంగ్లాదేశీయులు.. తాజాగా ఒక షాకింగ్ వ్యాఖ్య చేశారు. ఆ దేశ రాజకీయ నాయకులు కొందరు తాము త్వరలోనే పశ్చిమ బెంగాల్ ను ఆక్రమించుకుంటామని నోరు పారేసుకుంటున్నారు. ఈ అతి వ్యాఖ్యలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సీరియస్ అయ్యారు. పశ్చిమ బెంగాల్ ను ఆక్రమించుకుంటామంటూ చేసే వ్యాఖ్యలు మతి లేనివిగా పేర్కొన్న ఆమె.. "మీరొచ్చి బెంగాల్.. బిహార్.. ఒడిశాలను ఆక్రమించుకుంటూ ఉంటే మేం లాలీపాప్ తింటూ కూర్చుంటామనుకుంటున్నారా?" అంటూ లాగి పెట్టి కొట్టినట్లుగా రియాక్టు అయ్యారు. మా భూభాగాన్ని మా నుంచి లాక్కునే సత్తా ఎవ్వరికీ లేదన్న దీదీ.. "అలాంటి ఆలోచన కూడా రానివ్వకండి" అంటూ హెచ్చరించారు. భారత్ లో పరిణామాలను రాజకీయం చేయాలని చూడటం బంగ్లాదేశీయులతో పాటు బెంగాల్ కు.. ప్రజలకు క్షేమకరం కాదన్న ఆమె.. అనవసరమైన వ్యాఖ్యల కారణంగా బంగ్లాదేశ్ లో పరిస్థితులు మరింతగా విషమించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్ లో మైనార్టీలపై జరుగుతున్న దౌర్జన్యాలను ఆమె తీవ్రంగా ఖండించారు. మొత్తంగా చూస్తే.. ఇటీవల కాలంలో అతి వ్యాఖ్యలు చేస్తూ.. భారత్ పట్ల అదే పనిగా ద్వేషాన్ని చిందిస్తున్న బంగ్లాదేశ్ కు సరైన పాఠాన్ని నేర్పాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం బలపడుతోంది. మరి.. మోడీ సర్కారు ఏ తరహా నిర్ణయాన్ని తీసుకుంటుందో చూడాలి.

## ఓ వర్గంపై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి వివాదాస్పద వ్యాఖ్యలు.. విచారణ చేపట్టిన 'సుప్రీం'..!



**న్యూఢిల్లీ-నవభూమి:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. ఆయన ప్రసంగంపై అలహాబాద్ హైకోర్టును సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. విశ్వహిందూ పరిషత్ లీగల్ సెల్ ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ వర్గంపై చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. జ్యుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ రిఫార్మ్స్ అనే సంస్థ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు లేఖ రాసింది. హైకోర్టు జడ్జిపై అంతర్గత విచారణ జరపాలని సంస్థ కన్వీనర్ ప్రశాంత్ భూషణ్ డిమాండ్ చేశారు. ఆయన న్యాయనైతికత, రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఓ వర్గాన్ని కించపరిచే పదాలను సైతం ఉపయోగించారని లేఖలో ప్రస్తావించారు. వ్యాఖ్యలతో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి పదవికి, న్యాయవ్యవస్థకు చెడ్డపేరు వచ్చిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతిపై వీహెచ్‌పీ లీగల్ సెల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో జస్టిస్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. మెజారిటీ ప్రజల ఆకాంక్షల మేరకు హిందుస్థాన్ నడుస్తుంది తప్పా.. నలుగురిని పెళ్లి చేసుకునే హక్కు ఉంది.. హలాలా చేస్తాం.. ట్రిపుల్ తలాఖ్ ఇస్తాం.. అందుకు మా పర్సనల్ లా అంగీకరిస్తుందని అనలేరని.. ఆ హక్కులు ఇక్కడ పని చేయవంటూ వ్యాఖ్యానించారు. ఆయన తన ప్రసంగంలో కఠ్‌ముల్లా (మూఢ ముస్లిం) అనే పదాన్ని సైతం వాడారు. యూసీసీ అంటే అది వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు సంబంధించిన విషయం కాదని.. దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం దీని గురించి మాట్లాడిందన్నారు. కఠ్‌ముల్లాలు అనే మాట అనడం సరైంది కాకపోవచ్చని.. కానీ, అనేందుకు తాను సంకోచించనన్నారు. ఎందుకంటే వారు దేశానికి ప్రమాదకరమని.. వ్యతిరేకమన్న ఆయన.. వారితో జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. న్యాయమూర్తిగా ఉన్న ఆయన.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడేంటని ప్రశ్నిస్తున్నారు.

## ఆటో డ్రైవర్‌కు రూ.10 లక్షల జీవిత బీమా.. కూతురి పెళ్లికి రూ.లక్ష సాయం.. కేజ్రీవాల్ ప్రకటన



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అధికార ఆప్ దూకుడు పెంచింది. అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే రెండు విడతల్లో మొత్తం 31 మంది అభ్యర్థులను కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ఆప్ అధినేత కేజ్రీవాల్ అన్ని వర్గాల ప్రజలను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం ఢిల్లీలోని తన నివాసంలో ఆటో డ్రైవర్లకు తేనేటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ ఆటో డ్రైవర్ కేజ్రీని భోజనానికి ఇన్వైట్ చేశారు. ఆయన ఆహ్వానం మేరకు ఇవాళ ఓ ఆటో డ్రైవర్ ఇంట్లో కేజ్రీ లంచ్ చేశారు. తన సతీమణి సునీతతో కలిసి తన ఇంటికి వచ్చిన కేజ్రీవాల్‌కు ఆటో డ్రైవర్ కుటుంబం ఘనంగా స్వాగతం పలికింది. ఈ సందర్భంగా అక్కడ కేజ్రీ లంచ్ చేశారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు కేజ్రీవాల్ వరాల జల్లు కురిపించారు. ఆటో డ్రైవర్ల కోసం ఐదు హామీలు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్ కూతురి పెళ్లికి రూ.లక్ష సాయం ఇస్తామని తెలిపారు. అదే విధంగా ప్రతి దీపావళి, హోలీకి రూ.2,500, ఒక్కో ఆటోడ్రైవర్‌కు రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తామని వెల్లడించారు. ఆటో డ్రైవర్ల పిల్లల పోటీ పరీక్షలకు సంబంధించిన ఫీజులు ప్రభుత్వమే చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.

## డ్రైవర్‌కు అనుభవం లేకపోవడమే ప్రమాదానికి కారణమా..!



**ముంబై - నవభూమి:** మహారాష్ట్రలోని కుర్లాలో సోమవారం రాత్రి జరిగిన బస్సు ప్రమాదానికి డ్రైవర్‌కు బస్సు నడిపిన అనుభవం లేకపోవడమే కారణమని తెలుస్తోంది. ప్రమాదానికి గురైన బస్సు నడిపిన డ్రైవర్ 'బ్రుహన్‌ముంబై ఎలక్ట్రిక్ సప్లయ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ 'లో ఎనిమిది రోజుల క్రితమే కాంట్రాక్ట్ ఉద్యోగిగా చేరినట్లు సమాచారం. అంతకుముందు అతనికి కేవలం కారు నడిపిన అనుభవం మాత్రమే ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. బస్సు నడపడం రాని వ్యక్తిని ప్రజా రవాణా బస్సుకు డ్రైవర్‌గా నియమించి ఏడుగురి ప్రాణాలు పోవడానికి కారణమైన 'బెస్ట్' పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం రాత్రి బస్సు అదుపు తప్పి పలు వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు మరణించారు. మరో 49 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో నలుగురు పోలీస్ అధికారులు కూడా ఉన్నారు.

## అత్యంత వేడి సంవత్సరంగా 2024 నవంబర్‌లో రికార్డు ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ-నవభూమి:** సగటున 1.5 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలతో 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డుల్లో నిలిచిందని యూరోపియన్ వాతావరణ సంస్థ కోపర్నికస్ సోమవారం తెలిపింది. ఈ ఏడాది నవంబర్ సగటున 14.10 డిగ్రీల సెల్సియస్‌తో గతేడాది నవంబర్ తర్వాత రెండో అత్యంత వేడి నెలగా నిలిచిందని వెల్లడించింది. పారిశ్రామిక విప్లవం కాలం నాటి ముందు స్థాయిల కంటే ఈ ఏడాది నవంబర్‌లో 1.62 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అధికంగా నమోదైందని చెప్పింది. భారత వాతావరణ విభాగం ప్రకారం నవంబర్ నెల ఉష్ణోగ్రత రికార్డులు పరిశీలిస్తే 1901 తర్వాత ఈ ఏడాది నవంబర్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణ ఉష్ణోగ్రతల కంటే 0.62 డిగ్రీలు అధికంగా సగటున గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29.37 డిగ్రీల సెల్సియస్‌గా రికార్డయ్యాయి. ఈ ఏడాదిలో ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు దాదాపుగా 0.72 డిగ్రీల సెల్సియస్ వద్ద నిలిచాయని, 1991-2020 సగటుతో పోలిస్తే ఇది అధికమని కోపర్నికస్ తెలిపింది.

ఖర్గ, బాజ్.. దాడికి సిద్ధం! ఆధునిక యుద్ధ క్షేత్రంలో శత్రువును కకావికలం చేసే రెండు కొత్త డ్రోన్లు భారత సైన్యం అమ్ములపొదిలోకి చేరాయి. బాజ్, ఖర్గే అనే ఈ డ్రోన్లను ఢిల్లీలోని మానేక్‌షా సెంటర్‌లో జరిగిన 'ఇన్నో-యోధ 2024-25' సెమినార్‌లో ప్రదర్శించారు.

## ఖర్గ, బాజ్.. దాడికి సిద్ధం!

**న్యూఢిల్లీ-నవభూమి:** ఆధునిక యుద్ధ క్షేత్రంలో శత్రువును కకావికలం చేసే రెండు కొత్త డ్రోన్లు భారత సైన్యం అమ్ములపొదిలోకి చేరాయి. బాజ్, ఖర్గే అనే ఈ డ్రోన్లను ఢిల్లీలోని మానేక్‌షా సెంటర్‌లో జరిగిన 'ఇన్నో-యోధ 2024-25' సెమినార్‌లో ప్రదర్శించారు. భారత ఆర్మీ తయారుచేసిన 22 ఆవిష్కరణలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించగా ఈ రెండు డ్రోన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిఘాతో పాటు శత్రువులపై దాడి చేయగల ఈ డ్రోన్లు భారత సైన్యానికి కీలక అస్త్రాలుగా మారనున్నాయి.

**రూ.30 వేలకే శక్తిమంతమైన 'ఖర్గ'**

'ఖర్గ' అనే కామికాజ్ డ్రోన్ శత్రువుల కేంద్రాలపై సునాయాసంగా దాడి చేయగలదు. అందుకే దీనిని సూసైడ్ డ్రోన్‌గా పిలుస్తున్నారు. కేవలం రూ.30 వేలతో ఈ డ్రోన్‌ను భారత ఆర్మీ తయారుచేసింది. సెకనుకు 40 మీటర్ల వేగంతో ప్రయాణించే ఈ డ్రోన్ జీపీఎస్‌తో పాటు ఒకటిన్నర కిలోమీటరు రేంజ్‌తో కూడిన హెచ్‌డీ కెమెరా కలిగి ఉంటుంది. 700 గ్రాముల పేలుడు పదార్థాలను ఇది మోసుకెళ్లగలదు. రాడార్‌కు చిక్కకుండా వెళ్లి దాడి చేయడం దీని ప్రత్యేకత.

ఈ డ్రోన్ కేవలం ఆకాశంలోకి ఎగరడమే కాదు శత్రువులపై దాడి చేయగలదు. రాకెట్ లాంచర్లను, చిన్న ఆయుధాలను, గ్రనేడ్ లాంచర్లను పేల్చగలదు. లక్ష్యాలపై మోర్టార్ బాంబులను, పేలు పదార్థాలను వేయగలదు. ఆంగ్ల అక్షరం 'హెచ్' ఆకారంలో దీని డిజైన్ ఉండటం వల్ల రాకెట్లు వెనక్కు పేలే ప్రమాదం ఉండదు. 20 కిలోమీటర్ల రేంజ్ కలిగిన ఈ డ్రోన్ 50 కిలోలను మోసుకెళ్లగలదు. శత్రువుల ట్యాంకులు, బంకర్లను ధ్వంసం చేయడంతో పాటు రోడ్డుమార్గం లేని ప్రాంతాల్లో మన బలగాలకు వస్తువులను చేరవేయగలదు.

# ఈ సమావేశాల్లోనే జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్రం




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సమాయత్తమవుతున్నది. ఈ మేరకు కసరత్తు చేస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి(జేపీసీ) సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్టు తెలిపాయి. ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లనూ ఆహ్వానించనున్నట్టు సమాచారం. కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే.

లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత 100 రోజులకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సెప్టెంబర్‌లో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్టు అప్పుడే ప్రచారం జరిగింది. అయితే, పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు బిల్లుపై ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్రం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరిపే బాధ్యతలను ప్రభుత్వం కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అర్జున్‌రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజుకు అప్పగించింది.

**రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం?**

తమ పట్ల వివక్షా వైఖరిని ప్రదర్శిస్తున్న రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు యోచిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన తీర్మానంపై 50 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేసినట్టు ఆ వర్గాలు సోమవారం తెలిపాయి. రాజ్యసభ నుంచి తాము తరచు వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు చైర్మన్ తగినంత సమయాన్ని కేటాయించడం లేదని వారు భావిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి.

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన పక్షంలో భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి అవుతుంది.

**పార్లమెంటును కుదిపేసిన 'సోరోస్'**

అమెరికన్ బిలియనీర్ జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు ఉన్నాయని బీజేపీ చేసిన ఆరోపణలు పార్లమెంటు ఉభయసభలను కుదిపేశాయి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి జార్జ్ సోరోస్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబేపై ప్రివిలేజ్ మోషన్ కోసం కాంగ్రెస్ సభ్యులు నోటీసు ఇచ్చారు. బీజేపీ అబద్ధపు ఆరోపణలు చేస్తున్నదని, దూబేపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. సోరోస్‌తో సంబంధాలపై కాంగ్రెస్ జవాబు చెప్పాలని బీజేపీ సభ్యులు సైతం నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొన్నది.

మూడుసార్లు వాయిదా వేసినా సభ ఆర్డర్‌లోకి రాకపోవడంతో ఒక రోజు వాయిదా పడింది. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. సభ ప్రారంభం కాగానే సోరోస్ అంశాన్ని బీజేపీ సభ్యులు లేవనెత్తారు. సోరోస్‌తో కలిసి దేశాన్ని అస్థిరపరచాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని బీజేపీ సభ్యులు ఆరోపిస్తూ నినాదాలు చేశారు. అయితే, అదానీ అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. ఇరువైపులా నినాదాలతో గందరగోళం నెలకొన్నది. పలుమార్లు సభ వాయిదా పడిన తర్వాత కూడా అధికార, విపక్ష సభ్యుల నినాదాలు కొనసాగడంతో రాజ్యసభ ఒక రోజు వాయిదా పడింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
బుధవారం
11 । డిసెంబర్ । 2024



## ఆటోడ్రైవర్లకు రూ.10 లక్షల బీమా, పిల్లల పెళ్లిళ్లకు లక్ష సాయం

**న్యూఢిల్లీ-నవభూమి:**దేశ రాజధానిలోని ఆటో డ్రైవర్లపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వరాల జల్లులు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆటోవాలాలకు 5 కీలక హామీలిచ్చారు. ఆటోవాలాలకు రూ.10 లక్షల బీమా, పిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం అందిస్తామని వాగ్దానం చేశారు. ఆటో డ్రైవర్ నవ్‌నీత్ ఇంట్లో కేజ్రీవాల్, ఆయన భార్య సునీత మంగళవారంనాడు లంచ్ తీసుకున్నారు. "నిన్న మా ఇంట్లో ఆటోడ్రైవర్లతో సమావేశమయ్యాను. ఈరోజు నవ్‌నీత్ (ఆటోడ్రైవర్) ఇంటికి మధ్యాహ్నం భోజనం కోసం వచ్చాను. ఆటోడ్రైవర్లకు ఐదు హామీలు ఇస్తున్నాను. 2025 ఫిబ్రవరిలో మేము మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. ఇచ్చిన 5 హామీలను ఆ వెంటనే అమలు



చేస్తాం. ఆటోడ్రైవర్ కుమార్తెల పెళ్లిళ్లకు లక్ష రూపాయలు సాయం అందిస్తాం. దీపావళి, హెూలి పండుగలకు యూనిఫాం కోసం రూ.2,500 చొప్పున ఇస్తాం. రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తాం. ఆటోడ్రైవర్ల పిల్లలకు ఫ్రీ కోచింగ్ సదుపాయం కల్పిస్తాం. »%Pooch0%µ %app% తిరిగి ప్రారంభిస్తాం" అని కేజ్రీవాల్ ఈ సందర్భంగా ప్రకటించారు.



## అభివృద్ధికి అవినీతి గ్రహణం

స్వాతంత్ర్యానతరం స్వపరిపాలనలో హక్కుగా పొందే సేవలకు ప్రజలు తెలియక, పనిపూర్తయిన తరువాత అధికారికి ఏదో ఒక కానుకను ఇచ్చేవారు. అది ఒక ఆనవాయితీగా మారింది. మీరు హక్కుగా పొందే సేవలకు మేము ఏమీ ఆశించకుండా పనిచేయాలని, దానికి ప్రభుత్వం నుండి జీతాలు పొందుతున్నామని అధికారులు ప్రజలకు ఎప్పుడూ చెప్పలేదు. రానురాను అధికారులు కానుకలు తీసుకోవడం తమ హక్కుగా భావిస్తూవచ్చారు. క్రమంగా ప్రతి పనికి ఆ కానుకలనే లంచం రూపంలో తీసుకోవడం వారికి అలవాటైంది. ప్రజాస్వామ్య పాలనలో మన అభివృద్ధికి ఆ అవినీతే ఆటంకమని తెలుసుకోలేక సతమతమవుతున్నాం.పాలనలో అవినీతిని అరికట్టడం పెద్ద సవాల్. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే గాని అవినీతిని అరికట్టడం సాధ్యం కాదు. అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు ఒకనాడు తమ పాలనా వ్యవస్థల్లో అవినీతిపై యుద్ధం చేసినవారే. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సొమ్ముతోనే ప్రభుత్వాలు నడుస్తాయి. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులను అభివృద్ధికి, సేవలకు, సంక్షేమ సాధనకు నిజాయితీగా ఖర్చు చేస్తే ప్రజలకు ఆ ప్రభుత్వంపై నమ్మకం కలిగి పన్నులు ఆనందంగా చెల్లిస్తారు. ఇప్పుడు ప్రజలకు మన ప్రభుత్వాలపై నమ్మకం సన్నగిల్లింది.

అవినీతి రెండురకాలు. ఒకటి రాజకీయనాయకులు, వ్యాపా రస్థులు కుమ్మక్కై జరిపే అవినీతి. ఇది పెద్ద ఎత్తున జరిగే అవినీతి. దీనిలో ప్రజాధనం పెద్ద ఎత్తున రాజకీయనాయకుల, వ్యాపారస్తుల పాలవుతుంది. చిరు అవినీతి%-%అంటే ప్రజలు తమ దైనందిన జీవితంలో మునిసిపాలిటీలో, రెవెన్యూ ఆఫీసులో, పోలీసు స్టేషన్‌లో చెల్లించే లంచాలు. పరిస్థితులు ఎంతగా దిగజారాయంటే సామన్యుడు లంచాన్ని ఒక అదనపు పన్నుగా ఓర్చుకుంటున్నాడు. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రతి పనికి ఒక ధరను నిర్ణయించి ఆ పనులు చేస్తారన్న విషయం తెలిసిందే. ఇది ఒక దురాచారం. సంఘసంస్కర్తలు ప్రజలను చ్కెతన్యపరచి ఎన్నో సాంఘిక దురాచారాలను రూపుమాపారు. అయితే అవినీతిని నిర్మూలించలేకపోయారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అవినీతిని అదుపు చేసేందుకు ఎన్ని కట్టుదిట్టమైన చట్టాలు తెచ్చినా ఆ మహమ్మారిని నిర్మూలించడం సాధ్యపడలేదు. క్రమేపీ అరికట్టడంతో సర్దుకుపోవాలి. పాలనలో అవినీతి వలన జరిగే నష్టాలు అతి ప్రమాదకరమైన ప్రభావం చూపుతాయని ప్రజలకు విశదీకరించాలి. ప్రజలలో అశాంతి, అలజడి, కుంగుబాటుతనం, దొంగతనాలు, అరాచకాలు, హత్యలు, అభద్రతాభావం, ఒకరిపై ఒకరికి అపనమ్మకం, ఈర్ష్యాద్వేషాలు, కపటం, కోపం పెరిగి సామాజిక పతనం సంభవిస్తున్నది.మనం నిర్మించుకున్న వ్యవస్థలపైనే మనకు సందేహం. రాజకీయ నాయకులపై ప్రజలకు నమ్మకం లేకపోతోంది. దీనితో అవినీతి ప్రజల జీవనవిధానంలో ఒక భాగమైపోయింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఎక్కువ శాతం మంది ఉద్యోగస్థులు అవినీతిపరులే. లంచాలకు అలవాటుపడ్డ అధికారులకు వారికి వచ్చే జీతంతో పనిలేదు. వచ్చే లంచాల ముందు వారి జీతం చాలా తక్కువ. వచ్చే లంచాలతో విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి తాము చేయవలసిన ఉద్యోగ బాధ్యతలను, అందివ్వవలసిన ప్రజా సేవలను పూర్తిగా మరచి లేనిదానికీ కానిదానికీ ఏదో ఒక కారణం చూపించి, ప్రతిదానికీ లంచం ఇస్తే గాని పనిచేయని దౌర్భాగ్య పరిస్థితి ఉన్నది. ప్రజలు కూడ గత్యంతరం లేక లంచాలు ఇవ్వడానికి అలవాటు పడ్డారు. ఎవరైనా నిజాయితీగా మెలగాలన్నా, మెలిగే పరిస్థితి లేని సమాజం ప్రస్తుతం ఉంది. పైగా నిజాయితీగా ఉంటే బతకలేనివాడని, చేతకానివాడని సమాజమే నిర్వచిస్తుంది. అవినీతి వలన సమర్థత తగ్గి అసమర్థులు పెరుగుతున్నారు. అవినీతి నిరోధక శాఖ పనిచేస్తున్నప్పటికీ రాజకీయ నాయకుల జోక్యంతోనూ, చట్టాలను నిజాయితీగా అమలు చేయలేక పోవడంవలనా ఉద్యోగులలో మార్పు రావడం లేదు. మరొకవైపు రాజకీయ అవినీతి, అన్ని రకాల ఆర్థిక కుంభకోణాలు మనదేశాన్ని కుంగదీస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన స్వల్పకాలంలోనే స్వాతంత్ర్యం కొరకు పోరాడిన విలువలు కలిగిన నాయకులను ఈ దేశం కోల్పోయి అనుభవం లేని నాయకుల చేతుల్లోకి వెళ్ళి ఇంత పెద్ద దేశాన్ని ఒక మంచి మార్గంలో నడపడం అసాధ్యమవుతున్నది.అవినీతిని అరికట్టడానికి సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్నా, అవినీతికి అలవాటుపడిన ఉద్యోగస్థులు కొత్త కొత్త మార్గాలను కనిపెడుతున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా రాజకీయ నాయకులందరికీ అవినీతిని నిర్మూలించాలన్న ఉద్దేశమే లేదు. అవినీతి నిరోధక శాఖ, డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు, విజిలెన్స్ కమిషన్, లోకాయుక్త వంటి సంస్థలకు పదును పెట్టాలి. ప్రతి కార్యాలయంలో సిటిజన్ ఛార్టర్లు తయారుచేసి ప్రతి పని ఎన్ని రోజులలో చేస్తారో తెలుపుతూ బోర్డులు పెట్టాలి. అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా పారదర్శకతను జవాబుదారీతనాన్ని పెంపొందించి అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలి. ప్రజలు కూడ కొద్దో గొప్పో ఇబ్బంది కలిగినప్పటికీ లంచాలు ఇవ్వకుండా పనులు చేయించుకొనే అలవాటు నేర్చుకోవాలి. అవినీతిపరులైన ఉద్యోగుల నుంచి ఆరంభంలో ఎదురైన ప్రతిఘటన ఎక్కువ కాలం కొనసాగదని గుర్తించాలి. అవినీతికి వ్యతిరేకంగా బలమైన పోరాటం జరిగినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది.

## నిజాం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి బి ఎస్ వెంకట్రావు 126 వ జన్మ దినోత్సవం

### ఇండ్లు లేని వారికి సొంత భూమిని దానం చేసిన గొప్ప వ్యక్తి



**- భారతరత్న అంబేద్కర్ తో కలిసి పనిచేసిన ఉద్దండుడు**
**- నిజాం ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన నాయకుడు**
**- సామాజిక సేవల కోసం సొంత ఆస్తులు అమ్ముకున్న దాన కర్ణుడు**
**- హైదరాబాద్ అంబేద్కర్ గా, రావు సాహెబ్ గా పేరుగాంచిన ఆత్మగౌరవ పోరాటం చేసిన నాయకుడు**
**- నిజాం ప్రభుత్వం నుండి ఖు సూర్ - ఏ - ద క్కన్ గౌరవ బిరుదు అందుకున్న - బహుభాష కోవిదుడు - బి ఎస్ వెంకట్రావు**
**( డిసెంబర్ 11 న బి ఎస్ వెంకట్రావు 126 వ జయంతి సందర్భంగా వ్యాసం )**

నిజాం స్టేట్ హైదరాబాద్ సంస్థానంలో దళితుల అభివృద్ధి సంక్షేమం విద్య వైద్యం సౌకర్యాల కోసం నిరంతరం కృషి చేసిన జననాయకుడు , కుల వివక్షతను ఎదుర్కొని, అలుపెరుగని నాయకుడిగా సమాజ మార్పు కోసం హైదరాబాద్ నిజాం స్టేట్ కేంద్రంగా అంబేద్కర్ భావజాలాన్ని ఆత్మగౌరవ పోరాటాన్ని ప్రచారం చేసి ఆచరించి పేద విద్యార్థులను చదివించడం కోసం సొంత ఆస్తులను అమ్మిన నాయకుడు, పేదలకు స్థలాల కోసం సొంత భూమిని దానమిచ్చిన దాన కర్ణుడు , నిజాం స్టేట్ లో విద్యాశాఖ మంత్రిగా పనిచేసి మంచి పరిపాలన సాగించి నిజాం ప్రభువుల నుండి ప్రశంసలందుకొన్న నాయకుడు బిఎస్ వెంకట్రావు.

సికింద్రాబాద్ లోని బోయిగూడ నివాసి బత్తుల సాయన్న , ముత్తమ్మలకు 11 డిసెంబర్ 1896 న వెంకట్రావు జన్మించాడు. సికింద్రాబాద్ లోని 8 వ తరగతి వరకు చదువుకున్న వెంకట్రావు శిల్పకళ పైన మక్కువ పెంచుకొని నేర్చుకున్నాడు. పూనాలో ఉన్న వాళ్ళ బంధువుల దగ్గర కు వెళ్లి కొంతకాలం పాటు పని చేశారు . అప్పుడే మహారాష్ట్రలోని అంబేద్కర్ చేపడుతున్న రకరకాల ఉద్యమాలను తెలుసుకున్నాడు. కాని కొంతకాలం తర్వాత శిల్పకల్లో తన ఉద్యోగాన్ని మానేసి నిజాం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో చేపడుతున్న నిజాంసాగర్ ప్రాజెక్టులో లేబర్ రిక్రూట్మెంట్ అధికారి మరి ఇంజనీర్ గా విధులు నిర్వహించడం ప్రారంభించారు. హైదరాబాద్ వచ్చిన తర్వాత కుల వ్యవక్షత తో పాటు దళితుల్లో పేదరికం చదువులకు దూరం కావటం గమనించాడు. హైదరాబాద్ కేంద్రంగా ఆది హిందూ ఉద్యమనేత భాగ్యరెడ్డి వర్మతో పరిచయం ఏర్పడి ఆయనతో కలిసి పనిచేయడం ప్రారంభించారు. భాగ్యరెడ్డి వర్మతో పాటు కలిసి సికింద్రాబాద్ కేంద్రంగా సికింద్రాబాద్ బొల్లారం, సీతాఫల్మండి, బేగంపేట ప్రాంతాల్లో ఆయన బస్తీ కమిటీలో ఏర్పాటుచేసి బ్రహ్మ సమాజం, ఆర్య సమాజ్, పరోపకారి హితకారిని సంస్థలతో కలిసి పని చేస్తూ పేదలు దళిత బస్తీ ల్లో పంచ కమిటీలు ఏర్పాటు చేసి వారికి విద్య నేర్పించడం కోసం రాత్రి పాఠశాలలో ఏర్పాటు చేశారు. చదువుతోపాటు సమాజంలో ఉన్నటువంటి దురాచారాలు ఐన మద్యపాన నిషేధం, జోగిని వ్యవస్థ రద్దు, అస్పృశ్యత , మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా 1926 లో భాగ్యరెడ్డివర్మ చేపట్టి ఉద్యమంలో బిఎస్ వెంకట్రావు ప్రధాన భూమిక పోషించారు. సమాజంలోని దురాచారాలు రూపుమాపటానికి ప్రతి కుటుంబం నుండి మద్దతు కావాలని బస్తీలు కాలనీలో వారిగా సమావేశాలు నిర్వహించి ప్రచారం చేయించారు. 1936 జనవరిలో మహారాష్ట్ర యూత్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి రావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. అదే సమావేశంలో డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ తో తొలి పరిచయం ఏర్పడింది. అంబేద్కర్ తో పరిచయం ఏర్పడిన నాటి నుండి ఆయన అంబేద్కర్ భావజాలన్నీ హైదరాబాదులో విశృతంగా ప్రచారం చేశారు. మే 1936లో సికింద్రాబాద్ బోయగూడా లో అంబేద్కర్ యూత్ లీగ్ ను మొట్టమొదటిసారి ఏర్పాటు చేసిన ఘనత బిఎస్ వెంకట్రావు దక్కుతుంది. మే 1936 మహారాష్ట్రలో ప్రథమ మహార్ ( మాల ) కుల సంఘం ఏర్పాటు చేశారు. సమావేశానికి హైదరాబాదు నుండి వచ్చిన బిఎస్ వెంకట్రావు ను కమిటీ వారు ఆహ్వానించారు. వారి పిలుపుమేరకు సమావేశానికి వెళ్ళిన బిఎస్ వెంకట్రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వయంగా స్వాగతం పలికి ఏనుగు అంబారి మీద సమావేశ స్థలికి తీసుకెళ్లారు. మొదటిసారి మహార్ కులస్తుల సమావేశానికి బిఎస్ వెంకట్రావు అధ్యక్షత వహించారు. హైదరాబాద్ నిజాం స్టేట్లో భాగ్యరెడ్డి వర్మతో పాటు కలిసి పనిచేస్తున్న వెంకట్రావు ఇక్కడ



చేపడుతున్న కార్యక్రమాల గురించి సబికులకు వివరించారు. ప్రసంగం వాగ్దాటికి సబికులందరినీ ఆకర్షించారు దీంతో అంబేద్కర్ కూడా వెంకట్రావును ప్రశంసించారు. అనంతరం నాగపూర్, పూనా, బొంబాయి, గుల్బర్గా, పూర్ణ, బాల్కి లో జరిగిన సమావేశాల్లో బిఎస్ వెంకట్రావు పాల్గొన్నారు. హైదరాబాదు నిజాం స్టేట్ లో బిఎస్ వెంకట్రావు , సంఘసంస్కర్తలైన భాగ్యరెడ్డి వర్మ , మాడపాటి హనుమంతరావు , బత్తుల శ్యాంసుందర్, జెట్టి ఈశ్వరి భాయి , మాదరి ఆదయ్య , అరిగి రామస్వామి , జె సుబ్బయ్య లాంటి వారితో కలిసి పనిచేశారు.

బిఎస్ వెంకట్రావు సేవలను గుర్తించిన నిజాం ప్రభుత్వం 1937లో మున్సిపల్ కార్పొరేషన్ సభ్యునిగా నియమించింది. ఇదే తరుణంలో బిఎస్ వెంకట్రావు ఏర్పాటుచేసిన అంబేద్కర్ యూత్ లీగ్ సర్వీసెస్ ను డిప్రెసెడ్ క్లాసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ గా పేరు మార్చారు. ఇదే పేరుమీద ఆయన సేవలను కొనసాగిస్తూ వచ్చారు. హైదరాబాద్ స్టేట్లో ప్రధానంగా దళితులు కూలీలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వాటి ని పరిష్కారం కావాలంటూ నిజాం ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా విద్యార్థులకు చదువుకోవడానికి అనుకూలమైన సౌకర్యంతో పాటు, హాస్టల్లో ఏర్పాటు చేయాలని, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ఆర్థిక సహకారం అందించాలని,

పేదలకు ఉచిత వైద్యం కల్పించాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఉచితంగా భూములు పంచాలని డిమాండ్లు పెట్టాడు.తనిపని విధానంలో అంచలంచెలుగా ఎదిగిన బిఎస్ వెంకట్రావు సేవలను గుర్తించి 1943 లో డిఫెన్స్ కౌన్సిల్ సభ్యునిగా నిజాం ప్రభుత్వం నియమించింది , తర్వాత ఆయన సేవలను గుర్తించిన నిజాం ప్రభుత్వం 1946 న సికింద్రాబాద్ నుండి శాసనసభకు ఏకగ్రీవంగా నియమించింది. బి ఎస్ వెంకట్రావు నిజాం ప్రభుత్వానికి పెట్టిన ఆర్జీని గమనంలోకి తీసుకొని విద్యను ప్రోత్సహించడానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ నిధిని డిప్రెసెడ్ క్లాసెస్ నిధిగా విద్యార్థుల చదువుల కోసం పాఠశాల ఏర్పాటు కోసం, విద్యార్థులకు ఉపకార వేతనాలు చెల్లించడం కోసం ఖర్చు చేశారు. దీంతో మొద్దుడైన నిజాం ప్రభుత్వంలోని ప్రధానమంత్రి లియాఖత్ అలీ ఖాన్ నిజాం ప్రభువు అనుమతి తీసుకొని బిఎస్ వెంకట్రావు విద్యాశాఖ మంత్రిగా నియమించారు. దీనితో హైదరాబాద్ సికింద్రాబాద్ తో పాటు నిజాం స్టేట్ పరిధిలో పేద విద్యార్థులకు చదువులను ప్రోత్సహించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ఆయన నిజాంసాగర్ నిర్మాణ కాలంలోనే ఉద్యోగం మానేసి కాంట్రాక్టు నిర్వహించే సమయంలోనే స్థలాలు కొన్నాడు, సికింద్రాబాద్ లోని వేరువేరు ప్రాంతాల్లో నాలుగు భవనాలు నిర్మించుకున్నాడు.

అంబేద్కర్ తో కలిసి పని చేస్తున్నందున బిఎస్ వెంకట్రావుకు హైదరాబాద్ అంబేద్కర్ గా పేరును వచ్చింది. ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే బాబాసాహెబ్ అంబేద్కర్ ఔరంగబాదులో మిలింద్ విశ్వవిద్యాలయం నిర్మాణం చేపట్టాడు విషయం తెలుసుకున్న బిఎస్ వెంకట్రావు . నిజాం ప్రభువును కలిసి ఔరంగాబాద్ లోని మిలింద్ విశ్వవిద్యాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తిని మన్నించిన నిజాం సర్కార్ కోటి రూపాయలను మిలింద్ విశ్వవిద్యాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించారు..

పేదల బస్తీలలో కల్లు కాంపౌండ్ల స్థానంలో పాఠశాలలు కావాలని ప్రతి గుడి సేవాసులు చదువుకునే సౌకర్యం కల్పించాలని ఆయన చేస్తున్న ప్రచారంలో భాగంగా పత్రికా ప్రతినిధులకు చేరువయ్యాడు.. ఆనాటి ప్రఖ్యాత జర్నలిస్ట్ రామానుజాచారి డైలీ న్యూస్ అనే పత్రిక ద్వారా విస్తృత ప్రచారం చేశారు.కొద్ది రోజులకు అనారోగ్య కారణంతో రామానుజ చారి మృతి చెందారు. మూలకు పడిన డైలీ న్యూస్ పత్రికను బిఎస్ వెంకట్రావు కొనుగోలు చేసి పత్రికను పునరుద్ధరించి ప్రచారం కోసం వాడారు.

1950 లో నిగర్వి పేదల పక్షపాతి అయిన బిఎస్ వెంకట్రావు సేవలను గుర్తించిన ఆనాటి సంఘ సేవకులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ( వీర రత్న ) అనే బిరుదును ప్రధానం చేశారు.. విషయం తెలిసింది నిజాం ప్రభుత్వం తన మంత్రివర్గంలోని మంత్రి పేద ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి ( ఖుసుర్ - ఏ - దక్కన్ ) అనే బిరుదు ఇచ్చి గౌరవించారు. అంతేకాక స్థానికులు అందరు కూడా బి ఎస్ వెంకటరావు ను రావు సాహెబ్ గా సంబోధించి గౌరవించేవారు.

సికింద్రాబాద్ లోని బొల్లారం ప్రాంతంలో బ్రిటిష్ మిలటరీ క్వార్టర్స్ లో నివాసముంటున్న పేదలను స్వాతంత్రం అనంతరం 1948 సంవత్సరంలో వారిని క్వార్టర్స్ నుంచి వెళ్లగొట్టారు. నిరాశ్రయులైన కూలీలు పేదవారిని చేరదీసి ఆయన సొంత స్థలమైన అల్వాల్ లోతు కుంట లో 300 కుటుంబాల వారికి ఉచితంగా స్థలాలు కేటాయించారు. వారు నివాసం ఉంటున్న ప్రాంతానికి ప్రస్తుతం వెంకట్రావుపేట , వెంకటాపురం పేర్ల మీద బస్తీలు ఏర్పడి పేదలు నివాసం ఉంటున్నారు.

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్. నిజాం సంస్థానం భారతదేశ విలీనంలో విలీనం కావడంతో బిఎస్ వెంకట్రావు మంత్రి పదవిపోయింది. దీనితో సికింద్రాబాద్ బోయగూడా, హైదరాబాద్ కాచిగూడ, ప్రాంతంలో విద్యార్థులకు హాస్టల్ నిర్వహణ కోసం నిజాం ప్రభుత్వం నుండి నిధులు అందకపోవడంతో సికింద్రాబాద లో జీరా లో ఉన్న తన రెండు ఇండ్లను అమ్మేసి విద్యార్థుల కోసం ఖర్చు చేశారు..

1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు పోటీ చేసి ఓడిపోయారు. 1953 జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి రాజ్యసభ సభ్యులయ్యారు . ఎన్ని ఆస్తులున్న సాధారణ జీవితం గడపారు బిఎస్ వెంకట్రావు . నిజాం దక్కన్ ప్రాంత నివాస కావడంతో బిఎస్ వెంకట్రావు తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో అనర్గళంగా మాట్లాడే బహుభాషా కోవిదులు బి ఎస్ వెంకట్రావు. ఆయన ఇంగ్లీష్ భాషలో ప్రసంగించిన సమయంలో కొంతమంది పత్రికా విలేకరులు ఆంగ్లం భాషలో అనర్గళంగా మాట్లాడుతున్న వెంకట్రావుని ఆంగ్లం భాష ఎక్కడ నేర్చుకున్నారని ప్రశ్నిస్తే ఆయన బోయగూడ యూనివర్సిటీలో అని సరదాగా చెప్పి అందరిని నవ్వించాడని చెప్పుకుంటున్నారు. అంతటి ప్రతిభాశాలి బిఎస్ వెంకట్రావు. సాధారణ జీవితం నుంచి ప్రారంభమైన బిఎస్ వెంకట్రావు శిల్పిగా, నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో అధికారిగా, సమాజ సేవకుడిగా అంబేద్కర్ అనియాయుల్లో

ఒకడిగా, హైదరాబాద్ సంస్థానంలో పాఠశాలలో హాస్టళ్లు ఏర్పాటు చేసిన నాయకునిగా సికింద్రాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యునిగా , నిజాం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా, స్వాతంత్రం అనంతరం రాజ్యసభకు స్వతంత్రునిగా ఎన్నికైన బిఎస్ వెంకట్రావు చరిత్ర హైదరాబాద్ కి ఎంతో ముడిపడి ఉంది.4 నవంబర్ 1953 న తుది శ్వాస వదిలారు. 1898 డిసెంబర్ 11న జన్మించిన ఆయన జీవిత కాలం 55 సంవత్సరాలు మాత్రమే కానీ నేటికీ ఆయన సేవలను కొనియాడుతున్నారు.

హైదరాబాద్ నిజాం స్టేట్ విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన బిఎస్ వెంకట్రావు సేవలను గుర్తించిన ప్రజాయుద్ధనౌక గద్దర్ సతీమణి విమల దగ్గర ఆధ్వర్యంలో వెంకటాపురం లోని ప్రధాన రహదారిలో పేదల కోసం తన భూములను దానమిచ్చిన చోట ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. వెంకటాపురం లోనే ప్రస్తుతం జయంతి వర్ధంతులను నిర్వహిస్తున్నారు.

**- అస శ్రీరాములు.**
**సీనియర్ జర్నలిస్ట్ -9440037196**

## రాష్ట్రాభివృద్ధికి ప్రతిపక్షాల అడ్డు



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు అడ్డుపడుతున్నాయి గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రతి నియోజకవర్గానికి ఒక ఫార్మా ఒక మైన్ రావాలి అని ప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి పరిశ్రమలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొదలు అయ్యాయి. గౌరవ ముఖ్యమంత్రి ఉపన్యసిస్తూ దయచేసి గొడవలు లేకుండా సాఫీగా శాసనసభలు జరుపుకుందామని అన్నారు. తెలంగాణ కు పెట్టుబడులు పెట్టే ప్రయత్నం జరుగుతుంది, నల్గొండ జిల్లా రామన్నపేటలో గ్రైండింగ్ యూనిట్‌గా ఏర్పాటు చేస్తున్నారు. ఆ యూనిట్ పర్యావరణపరంగా దెబ్బ తింటుంది. బిఆర్ఎస్ లీడర్స్ చిన్నాచితక మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే వద్దు అని అంటున్నారు. కానీ పరిశ్రమలు వస్తేనే ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అదేవిధంగా ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి. కావున వేరు వేరు గా పెట్టుబడులు పెట్టిన వారికి స్వాగతం పలకాలని ప్రజలను కోరుకుంటున్నారు.మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు డబుల్ బెడ్ రూములు ఇస్తున్నారు ఎస్ఎఫ్టిసి ట్రీట్మెంట్ ఉన్నది సరిగా అవి పనిచేసేటట్టు ప్రయత్నాలు జరుగుతున్నవి. కానీ ఎస్ఎఫ్‌టిలు అసలు పూర్తి చేసి వాటిని త్వరలో ప్రారంభించాలి అని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

**వైసీకే రెడ్డి,అడ్వకేట్ కొత్తపేట**

## పెట్రోలు ధరలు తగ్గాలంటే...

పెట్రో ధరలు ఎవరి నియంత్రణలో లేనట్టు పెరిగిపోవడం దేశ ప్రజల్ని అసహ నానికి గురి చేస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెట్రోలియం ధరల పెరుగుదలను ఓ ధర్మ సంకటంగా అభివర్ణించారు. పెట్రోధరల నియం త్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వ యంతో పనిచేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ సూచించారు. ఆ చొరవ ఎవరు తీసుకోవాలి? ఈలోపు పెట్రోల్, డీజిల్ ధరలు రెండూ సెంచరీ మార్కు దాటేశాయి.ఇటీవల కోవిడ్ ఔషధాలను తక్కువ శ్లాబ్‌లోకి చేర్చడానికి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైంది. ఇందులో రాష్ట్రాల ఆర్థిక మంత్రులు పాల్గొన్నారు. పెట్రో ఉత్పత్తులపై పన్ను తగ్గింపు అంశాన్ని ఎవ్వరూ చర్చించలేదు. పెట్రో ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తేవాలన్న ప్రస్తావన ఇరువైపుల నుండి రాలేదు. పెట్రో ధరల దూకుడుకు కళ్లెం వేయడానికి కేంద్రం రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా లేనట్లు అర్థమవుతున్నది. కరోనా దెబ్బతో రాబడులు తగ్గి ఆర్థికంగా సతమతమవుతూ వైద్య ఆరోగ్యరంగంలో, సంక్షేమ రంగంలో అదనంగా నిధులు ఖర్చుపెట్టాల్సిన నేపథ్యంలో దాదాపుగా అన్ని రాష్ట్రాలు పెట్రో ఉత్పత్తులపై తమవంతు భారం వేశాయి. కేంద్రం ఏకపక్షంగా పెట్రో ఉత్పత్తులపై వివిధ రకాల సెస్సులు విధిస్తూ తద్వారా సమకూరే ఆదాయంలో రాష్ట్రాలకు దామాషా ప్రకారం వాటా ఇవ్వకుండా మొత్తాన్ని తమ ఖజానాలో జమ చేసుకొంటున్న నేపథ్యంలో రాష్ట్రాలకు మరో ప్రత్యామ్నాయం ఏముంది? పెట్రో ఉత్పత్తులపై పన్నులు తగ్గించకుండా కారణాలు ఏమి చెప్పినా అవి ప్రజలను సంతృప్తి పర్చలేవు. భారత్‌కు ముడి చమురు ఎగుమతి చేస్తున్న కొన్ని దేశాలు తమ ఉత్పత్తిని తగ్గించి డిమాండ్‌ను పెంచుకున్న మాట వాస్తవమే. కరోనా నేపథ్యంలో కేంద్రం ఆరోగ్యరంగంలో అధిక నిధులు ఖర్చు పెట్టాల్సిరావడం కూడా నిజమే. అందుకు పెట్రో ఉత్పత్తులపై ఎడాపెడా పన్నులు విధించి సామాన్యులను దొంగ దెబ్బ తీయడం సహేతుకం కాదు. కరోనా బెడద ఒక్క భారతదేశానికే పరిమితం కాలేదు.



## అభయప్రదాత.. శ్రీరామచంద్రుడు



సాధుసజ్జనులను పరిరక్షించడానికి, దుష్టులను శిక్షించడానికి శ్రీ మహావిష్ణువు స్వీకరించిన అవతారాల్లో ముఖ్యమైనది రామావతారం. ఒక మనిషిలో ఎన్నెన్ని మంచి గుణాలు ఉండడానికి అవకాశం ఉందో రామావతారం ద్వారా శ్రీరామచంద్రుడు మనకు తెలియపరిచాడు. మనిషి తన ప్రవర్తన ద్వారా తోటి మానవుల, సకల జీవరాశుల, సమస్త దేవతల ఆదరాభిమానాలను ఎలా పొందవచ్చో ఆచరించి చూపించాడు. తనను ఆశ్రయించినవారికి, శరణువేడినవారికి అభయప్రదానం చేసి వారిని ఆపదల నుంచి గట్టెక్కించడంలో శ్రీరామునికి సాటియైన వేరొక దైవం లేదు. రామాయణంలోని యుద్ధకాండలో విభీషణుడికి అభయప్రదానం చేసే సందర్భంలో తన స్వభావాన్ని, ఆశ్రితులను రక్షించే తన అసాధారణ లక్షణాన్ని శ్రీరామచంద్రుడు ఇలా చెప్పాడు.

**సకృదేవప్రపన్నాయ తవాస్మీతిచ యాచతే**
**అభయం సర్వభూతేభ్యో దదామ్యేతత్ వ్రతం మమ**

"ఎవరైనా నా వద్దకు వచ్చి 'నన్ను రక్షించు, నేను నీవాడను' అని ఒక్కసారి పేర్కొన్నంత మాత్రముననే నేను వారికుండే భయాలను, తాపత్రయాన్ని (ఆధ్యాత్మిక, అదిదైవిక, ఆదిభౌతికములనే మూడు విధాలైన తాపాలను), ఆపదలను, పాపాలను పోగొట్టి వారికి అవసరమైన సంపదలను, యోగక్షేమాలను శ్రేయస్సును అందిస్తూ రక్షిస్తాను. ఇది నా దీక్ష" అని రామచంద్రుడు ప్రతిజ్ఞాపూర్వకంగా చెప్పాడు. 'శ్రీరామచంద్రా.. నీ భార్యను అపహరించిన రావణుని తమ్ముడికి అభయం ఇవ్వవద్దు' అని సుగ్రీవుడు మొదలైనవారు చెప్పినా, 'నేను నా ధర్మాచరణను, స్వజనుల రక్షణను ఎప్పటికీ వదలను' అని రాముడు స్థిరంగా చెప్పాడు.

ఆశ్రమవాసులైన మహర్షులందరూ శ్రీరాముని వద్దకు వచ్చి.. రాక్షసుల వల్ల తమకు కలుగుతున్న బాధలను వివరించి, రక్షించాలని వేడుకున్నారు. అప్పుడు సీతాదేవి రాముడితో.. 'రాక్షసులు మనకు ప్రత్యక్షంగా ఎటువంటి హానీ తలపెట్టలేదు కదా. అట్టి రాక్షసులతో యుద్ధం చేయడం తగదు' అని సూచించింది. అందుకు రాముడు అంగీకరించలేదు. అప్యహం జీవితం

**జహ్యాం త్వాం వ్యా సీతే!**
**సలక్ష్మణామ్ న తు ప్రతిజ్ఞాం సంశ్రుత్య**

..'ధర్మ పరిరక్షకుడనైన నేను రుషులకు అభయప్రదానం చేశాను. ప్రాణాలనైనా వదులుకుంటాను. నా ప్రాణాల కంటే ఎక్కువ ప్రియమైన నిన్ను.. నా బహిఃప్రాణమైన, నాకు కుడిభుజమైన లక్ష్మణుని అయినా వదులుకుంటానుగానీ.. ఇచ్చినమాట తప్పను' అని వివరించాడు. ఇలా ఎందరికో అభయమిచ్చి ఆర్తత్రాణ పరాయణుడు, ఆపదోద్ధారకుడు, ఆపద్బాంధవుడు, అభయప్రదాత, సత్యవాక్య పరిపాలకుడు, ప్రతిజ్ఞాపాలకుడిగా ఎన్నో బిరుదాలను సొంతం చేసుకున్నాడు. పురుషోత్తముడైన ఆ శ్రీరాముని సద్గుణాలు మనందరికీ అవశ్యం ఆదర్శనీయం. పాటించినవారి జన్మ చరితార్థం.

## చలికాలం చెక్కుచెదరని ఆరోగ్యం

చలికాలం అంతర్గత, బాహ్య ఆరోగ్యాలను చెక్కుచెదరకుండా ఉంచుకో వడం కోసం ఆయుర్వేద ఆరోగ్య సూత్రాలను ఆచరించవచ్చు. బలాన్ని పెంచుకునే వీలున్న ఈ కాలాన్ని వీలైనంత మెరుగ్గా ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఆయుర్వేద నిపుణులు ఇలా వివరిస్తున్నారు. ఈ కాలంలో చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండడం కోసం, శరీరం పొడిబారిపోకుండా ఉండడం కోసం రోజుకు రెండు చెంచాల చొప్పున కల్తీ లేని ఆవు నెయ్యి తీసుకోవచ్చు. ఈ కాలంలో శరీరాన్ని తేమగా ఉంచుకోకపోతే, ఆ ప్రభావం మోకాళ్ల నొప్పులు, వెన్ను నొప్పులు, ఒంటి నొప్పులు, నాడీ సంబంధ రుగ్మతల రూపంలో వేసవిలో శరీరాన్ని బాధిస్తుంది. ఆవు నెయ్యితో కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడుతూ ఉంటారు. కానీ సమర్థంగా అరిగించుకోగలిగితే ఆవు నెయ్యితో శరీరానికెంతో మేలు కలుగుతుంది. అందుకోసం వ్యాయా మంతో శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. ఏడాదిని ఉత్తరాయనం, దక్షి ణాయనం అనే రెండు భాగాలుగా విభజించుకుంటే ఉత్తరాయనంలో వేడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి శరీరం బలహీనపడుతుంది. శరీరంలోన సత్తువ బయటకు వెళ్లిపోతుంది కాబట్టి ఆ కాలాన్ని ఆదాన కాలం అంటారు. దక్షిణాయనంలో చల్లని వాతావరణం వల్ల శరీరం శక్తిని స్వీకరించి, బలపడుతుంది కాబట్టి ఈ కాలాన్ని విసర్గ కాలం అంటారు. కాబట్టి ఏడాదిలోని మొదటి ఆరునెలల్లో కోల్పోయిన సత్తువను తిరిగి పొందే వీలున్న కాలంగా దక్షిణాయనాన్ని, మరీ ముఖ్యంగా చలికాలాన్నీ పరిగణిం చాలి. ఇది సత్తువను పెంచే కాలమే అయినప్పటికీ, చల్లదనం మూలంగా విజృంభించే వ్యాధులకు దూరంగా ఉండాలంటే ఈ కాలానికి తగిన, తగని ఆహార పదార్థాల పట్ల అవగాహన

# మెరిసే చర్మం కోసం పండ్ల రసాలు



చలికాలంలో చర్మం ఎక్కువగా తేమను కోల్పోతుంది. దీని వల్ల చర్మం పొడిబారి పగులుతుంటుంది. చర్మంపై తెల్లని పొరలు ఏర్పడి నిర్జీవంగా మారుతుంది కూడా. ఇలా కాకుండా చర్మం మృదువుగా నిగనిగలాడాలంటే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్ల రసాలు తాగాలి.

**క్యారట్-నారింజ రసం**

క్యారట్‌లో బీటా కెరోటిన్ సమ్మేళనాలు, ఎ విటమిన్ అధికంగా ఉంటాయి. ఎ విటమిన్ చర్మంలో కొత్త కణాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది. నారింజలో సి విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మంలో కొల్లాజెన్ వృద్ధి పొందేలా చేస్తుంది. చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతుంది. మిక్సీ గిన్నెలో రెండు క్యారట్‌లను చిన్న ముక్కలుగా కోసి వేయాలి. అందులో ఒక నారిజ పండును తొక్క, గింజలు తీసి వేయాలి. ఒక గ్లాసు నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీనిని అలాగే గ్లాసులో పోసి ఒక చెంచా తేనె కలిపి తాగాలి. ఈ రసం చర్మానికి తేమను, కాంతిని అందిస్తుంది. ముడతలను పోగొడుతుంది.

**బీట్‌రూట్-యాపిల్ రసం**

బీట్‌రూట్‌లో ఐరన్, సి విటమిన్ ఉంటాయి. ఇవి రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. చర్మానికి పోషకాలను, ఆక్సిజన్‌ని అందిస్తాయి. యాపిల్‌లో విటమిన్లు, పీచుపదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మం నుంచి విషపదార్థాలను తొలగిస్తాయి. మిక్సీ గిన్నెలో ఒక చిన్న బీట్‌రూట్‌ను తొక్కతీసి ముక్కలుగా కోసి వేయాలి. అందులోనే ఒక యాపిల్‌ను ముక్కలుగా కోసి వేయాలి. అర గ్లాసు నీళ్లు పోసి గ్రైండ్ చేయాలి. దీనిని గ్లాసులో పోసి రెండు చెంచాల నిమ్మరసం కలుపుకుని తాగాలి. ఈ బీట్‌రూట్-యాపిల్ రసం చర్మానికి పోషణను, మెరుపుని ఇస్తుంది.

దానిమ్మ రసం

దానిమ్మలో ఆంథోసియానిన్స్, పాలీఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కాపాడతాయి. చర్మం మీద గీతలు, ముడతలు రాకుండా చేస్తాయి. సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల వల్ల చర్మానికి నష్టం కలుగకుండా చేస్తాయి. ఒక పెద్ద దానిమ్మ పండును ఒలిచి గింజలను మిక్సీ గిన్నెలో వేయాలి. అందులో అరగ్లాసు నీళ్లు పోసి గ్రైండ్ చేయాలి. ఈ రసాన్ని గ్లాసులో పోసి ఒక చెంచా తేనె కలుపుకొని తాగాలి. ఈ రసం చర్మానికి రక్తం పట్టేలా చేసి ఆరోగ్యంగా ఉంచుతుంది.

**బొప్పాయి-అనాస రసం**

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది చర్మంలోని మృత కణాలను తొలగిస్తుంది. అనాసలో సి విటమిన్ ఉంటుంది. ఇది ముఖం మీద మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలను పోగొడుతుంది. మిక్సీ గిన్నెలో ఒక కప్పు బొప్పాయి ముక్కలు, అర కప్పు అనాస పండు ముక్కలు వేసి అర గ్లాసు నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఇందులో రెండు చెంచాల నిమ్మరసం, ఒక చెంచా తేనె కలుపుకుని తాగితే చర్మానికి తగినంత తేమ అంది నున్నగా మెరుస్తుంది.

**కీరా-నిమ్మ రసం**

కీరాలో 95 శాతం నీళ్లు, సిలికా మినరల్స్ ఉంటాయి. ఇవి చర్మానికి తేమ, పోషణ అందిస్తాయి. నిమ్మరసం చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. మిక్సీ గిన్నెలో ఒక కప్పు కీరా ముక్కలు, రెండు చెంచాల నిమ్మరసం, కొన్ని పుదీనా ఆకులు వేసి అరగ్లాసు నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీనిని గ్లాసులో పోసి ఒక చెంచా తేనె కలుపుకుని తాగాలి. ఈ రసం చర్మానికి మంచి రంగుని మృదుత్వాన్ని అందిస్తుంది.









# ఉల్లిపాయ టీతో జలుబు, దగ్గుకు తక్షణ ఉపశమనం





సాధారణంగా సీజనల్ వ్యాధులను నివారించుకోవడానికి మన ఇళ్లలోనే ఎన్నో చిట్కాలు ఉంటాయి. జలుబు, దగ్గు, తుమ్ములు వంటి సాధారణ వ్యాధులకు ఇంట్లోని పెద్దవాళు వంటింటి వస్తువులతోనే చిటికెలో ఉపశమనం కలిగించే ఔషధాన్ని తయారు చేసి ఇస్తుంటారు. వీటి వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందని వారు తరచూ చెబుతుంటారు. కానీ వాటిపై ఈ తరం వారు అంతగా నమ్మకం ఉంచరు. అయితే పెద్దలు చెప్పినట్లుగానే వంటింటి పదార్థాలతో తక్షణ ఉపశమనం పొందే ఎన్నో గుణాలు ఉన్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలంటున్నారు నిపుణులు. అందులో ఒకటి ఉల్లిపాయ టీ కూడా. ఉల్లిపాయలు వంటల్లో రుచిని ఇవ్వడమే కాక, మంచి ఆరోగ్యాన్నిచ్చే ఎన్నో లక్షణాలను ప్రేరేపిస్తుందట. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదనే నానుడి కూడా ఉంది.

అయితే ప్రస్తుతం చలికాలంలో చాలా మంది జలుబు, తగ్గు, గొంతునొప్పి, ముక్కు కారడం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారంతా తక్షణ ఉపశమనం కోసం ఈ ఉల్లిపాయ టీ తీసుకుంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఆనియన్ టీ రోగనిరోధక శక్తిని పెంచడంలో ప్రభావంతంగా పనిచేస్తుందని పరిశోధనలో కూడా వెల్లడైందట. అంతేగాక ఉల్లిపాయ విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలకు కూడా అమూల్యమైన వనరుగా నిపుణులు చెబుతున్నారు. ఓ కప్పు టీని మీ రోజువారి ఆహారపు అలవాట్లలో చేర్చుకుని రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని సూచిస్తున్నారు. అయితే ఈ టీని ఉల్లిపాయతో లేదా వాటి తొక్కలతో కూడా చేసుకోవచ్చు.

**ఉల్లిపాయ టీ:**

ఒక గ్లాసు నీరు మరిగించి అందులో తరిగిన ఉల్లిపాయ, 2-3 నల్ల మిరియాలు, 1 యాలుకతో పాటు సగం చెంచా సోపు గింజలను జోడించాలి. దీనిని 15-20 నిమిషాల పాటు మరగించి తర్వాత వడకట్టుకుని తాగాలి.

**ఉల్లిపాయ పీల్ టీ:**

టీ పొడి లేదా గ్రీన్ టీ ఆకులు వేసి నీటిని మరగించాలి, ఆ తర్వాత మరిగించిన నీటిని చిన్న ఉల్లిపాయ లేదా సగం ఉల్లిపాయ తొక్కలు తీసి ఉంచుకున్న కప్పులో పోయాలి. వేడి వేడి నీటిలో సుమారు 10 నిమిషాలు పాటు ఈ ఉల్లిపాయ తొక్కలు నానబెట్టాలి. ఆ తర్వాత ఈ నీటిని వడకట్టి తేనె, నిమ్మరసం కలుపుకుని తాగాలి.

# పొట్టలో ఈ భాగం పనిచేయకపోతే ఇన్ని తిప్పలా..!



శరీరంలో ఏ భాగానికి నొప్పి, బాధ, ఇబ్బంది కలిగినా మొత్తం ఆరోగ్యం సరిగా లేనట్టే.. శరీరంలో ప్రధాన భాగాలైన గుండె, మెదడు మాదిరిగానే పొట్ట కూడా చాలా కీలకమైన భాగమే. ఇందులోని ప్రతి అవయవం సరైన రీతిలో పనిచేస్తేనే తిన్న ఆహారం సరిగా జీర్ణం అవుతుంది. ముఖ్యంగా ప్రాంక్రియాస్ (క్లోమ గ్రంధి) శరీరంలో సహజ రసాలను, ఎంజైమ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఇది సరిగా పనిచేయనప్పుడు శరీరంలో కనిపించే వివిధ లక్షణాలను గురించి తెలుసుకుందాం.

పొట్టలో ఉండే పెద్ద ప్రేగులు, చిన్నప్రేగులు జీర్ణ సంబంధమైన క్రియలలో పాల్గొంటాయి. ఇక్కడే మరో ముఖ్యమైన అవయవం కూడా ఉంది. అదే ప్యాంక్రియాస్ ఇది మన శరీరానికి జీర్ణ ఎంజైములు, హార్మోన్లను ఉత్పత్తి చేయడంలో కొవ్వును జీర్ణం చేసే ఎంజైమ్ అయిన లిపేస్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అంతే కాకుండా ప్రోటీన్‌ను జీర్ణం చేసే ప్రోటీజ్ ఎంజైమ్, కార్బోహైడ్రేట్‌లను సరిగ్గా జీర్ణం చేసే అమైలేస్ ఉత్పత్తికి సహాయపడుతుంది.

శరీరంలోని ముఖ్యమైన అవయవం అయిన ప్యాంక్రియాస్ సరైన జీవనశైలి లేకపోవడం, ఆహారం సరిగా తీసుకోకపోవడం, కొన్ని రకాల మందులను వాడటం వల్ల దెబ్బతింటుంది. ఇది సరిగా పనిచేయకపోతే ప్యాంక్రియాటైటిస్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కింద గుర్తిస్తారు.

**ఈ లక్షణాలు ఎలా ఉంటాయంటే..**

పొత్తికడుపులో నొప్పి ఉంటుంది.. కొన్నిసార్లు అదే పనిగా కడుపులో నొప్పి మొదలవుతుంది. దీనితో పాటు జీర్ణక్రియ కారణంగా, శరీరంలోని ఎంజైములు, పిత్తరసంలో ఇబ్బంది ఉంటుంది. దీని కారణంగా ప్యాంక్రియాస్‌లో నొప్పి, మంట, ఇతర వ్యాధులు వస్తాయి.

**బరువు తగ్గుత్నారు..**

ప్యాంక్రియాస్ దెబ్బతిన్నప్పుడు ఆహారం నుండి విడుదల అయ్యే పోషకాలు తగ్గుతాయి. ఈ కారణంగా ఎంత ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాలను తీసుకున్నా కూడా శరీరం గ్రహించదు. ఇది బరువును ప్రభావితం చేయడం మొదలవుతుంది. దీనితో బరువు తగ్గి, బలహీనంగా మారతారు.

మధుమేహం ఉన్న స్త్రీలలో అధికంగా కనిపించే సంకేతాలు ఇవే..

**వ్యాంతులు అవుత్నాయి.**

ప్యాంక్రియాస్‌లో సమస్య ఉంటే కనుక, ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్‌ల స్రావం తగ్గుతుంది. వాంతులు, వికారం వంటి లక్షణాలుంటాయి. ఇదే సమయంలో జిడ్డుగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే ప్యాంక్రియాస్ దానిని విచ్ఛిన్నం చేయదు. దీని కారణంగా వాంతులు, వికారం ఉంటాయి.

**విరేచన్నాలు..**

తరచుగా విరేచనాలు అవుతాయి. ఇది జీర్ణక్రియ సమస్య సరిగా లేదని, ప్రాక్రియాస్ పనిచేయడంలేదని సూచిస్తుంది. శరీరం కొవ్వు, ప్రోటీన్లను జీర్ణించుకోలేక విరేచనాలు అవుతాయి.

ఉబ్బరం కూడా ఉంటుంది.

పొట్ట ఉబ్బరం ఉంటుంది. తిన్న వెంటనే కడుపు ఉబ్బరం సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్యాంక్రియాస్ ఆహారాన్ని జీర్ణంచేసుకోలేక, గ్యాస్ట్రిక్ యాసిడ్ ఉత్పత్తి చేయలేకపోతుంది. దీని కారణంగా ఉబ్బరం సమస్య ఏర్పడుతుంది.

%గమనిక: పైన పేర్కొన్న వివరాలను ఆరోగ్య నిపుణులు అందించిన సమాచారం మేరకు ఇవ్వడం జరిగింది. దీనిని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ధృవీకరించడం లేదు. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు పైన చెప్పిన సూచనలు పాటించాలి.

# ఇలా చేస్తే లావు తగ్గుతారా?



కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉన్న ఆహారం ఆరునెలలపాటు తింటే శరీరానికి మంచిదట. అంతేకాదు తక్కువ ఫ్యాటు ఉన్న ఫుడ్ కన్నా లో-కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తినడం వల్ల బరువు బాగా తగ్గుతారట. అంటే దాదాపు ఒక కిలో నుంచి నాలుగు కిలోల వరకు బరువు తగ్గుతారట. శాస్త్రవేత్తలు ఇటీవల చేసిన ఒక అధ్యయనంలో ఈ విషయం తేలింది. దీన్నిబట్టి పరిమితకాలం తక్కువ కార్బోహైడేట్స్ ఉండే ఫుడ్ తినడం మంచిది. వీటివల్ల శరీర బరువు కూడా తగ్గుతాము. అయితే లో-ఫ్యాట్ డైట్స్‌తో పోలిస్తే ఇందులో తగ్గే బరువు క్లినికల్‌గా పలు సందేహాలను రేకెత్తిస్తోంది.

ప్రాసెస్డ్ ఫుడ్స్ మంచివి కావు కాబట్టి ప్రతిఒక్కరూ వాటికి దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినాలి. కార్బోహైడ్రేట్లు బాగా తక్కువగా ఉండే ఆహారం మూలంగా ఎక్కువ మాంసాన్ని తినే అవకాశం ఉండడం వల్ల కొన్నిసార్లు ప్రాణాపాయం కలుగుతుంది. అంతేకాదు కేన్సర్ వంటి జబ్బులు తలెత్తే ప్రమాదం కూడా ఉంది. బరువు అంటే కండలు తగ్గడమా, కొవ్వు తగ్గడమా వంటి విషయాలు కూడా ఈ స్టడీలో తెలుసుకున్నారు. అంతేకాదు ఎల్‌సిడి (లో-కార్బ్ డైట్స్) అర్థం వైవిధ్యంగా ఉంటుందన్నారు. కార్బోహైడ్రేట్స్ పరిమితంగా తీసుకున్నప్పటికీ తిన్న డైట్‌లోని కార్బోహైడ్రేట్లు నాలుగు శాతం నుంచి 46 శాతం వరకూ కాలరీలు కలిగి ఉంటాయిట. మొత్తానికి ఈ స్టడీలో శాస్త్రవేత్తలు ఎల్‌సిడి వల్ల తలెత్తే సమస్యలతోపాటు ప్రయోజనాలపై కూడా దృష్టి సారించారు.

లో-ఫ్యాట్ ఫుడ్స్ వల్ల ఉండే ఇబ్బందులను తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 హైదరాబాద్
బుధవారం
11 । డిసెంబర్ । 2024



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు.. పెరిగిన ఐటీ, మెటల్ షేర్లు..




న్యూఢిల్లీ-నవభూమి:దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళశారం ఫ్లాట్గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ఆ తర్వాత స్వల్పంగా దిగజారాయి. చివరకు స్వల్పంగా కోలుకొని ఫ్లాట్గా ముగిశాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే.. 81,575.96 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,726.34 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. చివరకు 81,182.69 పాయింట్లకు తగ్గింది. చివరక 1.59 స్వల్పంగా పెరిగి.. 81,510.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి.. 24,610.05 వద్ద ముగిసింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,970 షేర్లు పెరిగాయి. 1,828 షేర్లు పతనమై.. మరో 122 షేర్లు వ ా ్ర త ం మారలేదు. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ టాప్ లూజర్‌గా నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.3శాతం చొప్పున పెరిగాయి. పవర్, టెలికాం, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ 0.4-1 శాతం మధ్య ఎగిశాయి.





## రేపు మొబిక్విక్ ఐపీఓ ప్రారంభం.. షేర్ ధరెంతంటే..?!




న్యూఢిల్లీ-నవభూమి:ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ కు వెళ్లనున్నది. బుధవారం మొబిక్విక్ ఐపీఓ ప్రారంభం కానున్నది. ఐపీఓలో మొబిక్విక్ షేర్ ధర రూ.265-279 మధ్య ఖరారు చేసింది. ఈ ఐపీఓ ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని మొబిక్విక్ లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ నెల 11 నుంచి 13 మధ్య ఐపీఓ సాగుతుంది. ఇన్వెస్టర్లు మొబిక్విక్ ఐపీఓలో ఒక లాట్‌లో 53 షేర్లు కొనుగోలు చేయాలి. ఐపీఓ నేపథ్యంలో గ్రే మార్కెట్లో మొబిక్విక్ షేర్లు రూ.132 ధరపై ట్రేడ్ అవుతున్నాయని స్టాక్ మార్కెట్ల పరిశీలకులు చెబుతున్నారు. మొబిక్విక్ ఐపీఓలో దాఖలైన బిడ్లకు శనివారం నాడు షేర్లు కేటాయించే అవకాశం ఉంది. ఒకవేళ ఏ కారణం వల్లనైనా ఆలస్యం జరిగితే షేర్ల కేటాయింపు 16న జరుగుతుంది.
రూ.572 కోట్ల నిధుల్లో కంపెనీ ఫైనాన్సియల్ సర్వీసెస్ బిజినెస్ వృద్ధి కోసం రూ.150 కోట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం రూ.107 కోట్లు, పేమెంట్ సర్వీసుల విస్తరణకు రూ.135 కోట్లు, అదనంగా రూ.70.2 కోట్లు చెల్లింపు వస్తువులు, కార్పొరేట్ అవసరాల కోసం ఖర్చు చేయాలని మొబిక్విక్ ప్రణాళిక రూపొందించింది. ఈ ఐపీఓ మేనేజర్లుగా ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ వ్యవహరిస్తున్నాయి.

## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు.. పెరిగిన ఐటీ, మెటల్ షేర్లు..




న్యూఢిల్లీ-నవభూమి:దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళశారం ఫ్లాట్గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ఆ తర్వాత స్వల్పంగా దిగజారాయి. చివరకు స్వల్పంగా కోలుకొని ఫ్లాట్గా ముగిశాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే.. 81,575.96 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,726.34 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. చివరకు 81,182.69 పాయింట్లకు తగ్గింది. చివరక 1.59 స్వల్పంగా పెరిగి.. 81,510.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి.. 24,610.05 వద్ద ముగిసింది.
ట్రేడింగ్‌లో దాదాపు 1,970 షేర్లు పెరిగాయి. 1,828 షేర్లు పతనమై.. మరో 122 షేర్లు మాత్రం మారలేదు. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ టాప్ లూజర్‌గా నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.3శాతం చొప్పున పెరిగాయి. పవర్, టెలికాం, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ 0.4-1 శాతం మధ్య ఎగిశాయి.

## 42వేల కోట్ల రైటాఫ్

### 6 నెలల్లో ప్రభుత్వ బ్యాంకులు వదిలించుకున్న రుణాలు




న్యూఢిల్లీ-నవభూమి:ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి 6 నెలల్లో (ఏప్రిల్-సెప్టెంబర్) దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.42,035 కోట్లుగా ఉన్నది. ఈ మేరకు సోమవారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ప్రకటించారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అత్యధికంగా రూ.8,312 కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించిందని లోక్‌సభలో ఓ లిఖితపూర్వక సమాధానంలో మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత స్థానాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (రూ.8,061 కోట్లు), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రూ.6,344 కోట్లు), బ్యాంక్ ఆఫ్ బరోడా (రూ.5,925 కోట్లు) ఉన్నాయన్నారు. కాగా, 'రైటాఫ్ అంటే రుణాల రద్దు కాదు. కాబట్టి దీనివల్ల రుణగ్రహీతకు వచ్చే లాభమేమీ ఉండబోదు.
రుణాలు తీసుకున్నవారు బ్యాంకులకు బకాయిపడే ఉంటారు. ఆ మొండి బాకీల వసూలుకు బ్యాంకులు రకరకాల పద్ధతుల్లో ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయి' అని మంత్రి పంకజ్ చౌధరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదిలావుంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో వసూలు చేసిన బకాయిల విలువ రూ.37,253 కోట్లుగా ఉన్నట్టు కూడా ఆయన తెలిపారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.1.14 లక్షల కోట్లుగా ఉన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది రూ.1.18 లక్షల కోట్లుగా ఉండటం గమనార్హం. దీంతో రెండున్నరేండ్లలో ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్‌లు రూ.2.74 లక్షల కోట్లపైనేనని తెలుస్తున్నది. వీటిలో ఎక్కువ కార్పొరేట్ల రుణాలే ఉండటం గమనార్హం.

## ప్రపంచవ్యాప్తంగా టాప్ 10 డీప్ టెక్ స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్ ఇప్పుడు ఇండియాలో

న్యూఢిల్లీ-నవభూమి:కేంద్ర ప్రభుత్వ దృష్టి ఐఐటి బొంబాయి, భారతదేశంలోని సొసైటీ ఫర ఇన్నోవేషన్- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సైన్) వంటి సాంకేతిక వ్యాపార ఇంక్యుబేటర్‌ల మద్దతుతోబీ 10 సంవత్సరాల క్రితం డీప్ టెక్ ఎకోసిస్టమ్ లేనిది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 10 పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా ఉంది."నాన్ డీప్ టెక్ వెంచర్ క్యాపిటల్ (విసి) ఫండ్స్‌తో ప్రపంచవ్యాప్తంగా డీప్ టెక్ ఎకోసిస్టమ్‌లలో మేము ఈ రోజు 6వ స్థానంలో ఉన్నాము, ఇప్పుడు వారి కార్పస్‌లో 10-20%అటువంటి వెంచర్ల కోసం కేటాయిస్తున్నాము" అని ఇన్‌ఫ్లెక్సర్ వెంచర్స్ జనరల్ పార్టనర్ జతిన్ దేశాయ్ అన్నారు. "ఇన్నోవేషన్ నేషన్: లెవరేజింగ్ ఇండియాస్ టాలెంట్ అండ్" పేరుతో సైన్ నిర్వహించిన సమ్మిట్‌లో మాట్లాడుతూ ఈ స్థలంలో పెట్టుబడి పెట్టే బహుళ విసిలు విధ్వంసక సాంకేతికతల యుగంలో పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ, ఇప్పుడు అనేక రకాల స్పేస్ టెక్, నానో మెటీరియల్స్, వ్యవసాయం మిశ్రమాలు, ఫుడ్ టెక్, బయోటెక్, ఏరోస్పేస్ డిఫెన్స్ వెంచర్‌లు ఉన్నాయి. ఈ డీప్ టెక్ డీల్ సోర్సిం గ్‌లో ఎక్కువ భాగం నేడు సైన్ ప్రతి వంటి ఇంక్యుబేటర్‌ల నుండి వస్తున్నాయి నిధులు యాజమాన్య నెట్‌వర్క్‌లు," అని దేశాయ్ జోడిం చారు.ఒక దశాబ్దం క్రితం, స్పేస్ వంటి రంగాలలోని అనేక లోతైన సాంకేతిక సంస్థలు విసిలు ఈ ఆలోచనను ఇష్టపడినప్పటికీ నిధులు పొందలేక పోయాయి, ఎందుకంటే వారు ఫాలో ఆన్ ఫండర్‌లలో దృశ్యమానతను చూడలేకపోయారు. "కానీ ఈరోజు సీరీస్ A, B, C D ఫండింగ్ రౌండ్‌లను చూసే బహుళ ఫండ్‌లు ఉన్నందున డీప్ టెక్ వెంచర్‌కు డబ్బును సేకరించడం సులభం అయ్యింది" అని అథెరా వెంచర్ పార్ట్‌నర్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమీర్ కపూర్ జనరల్ పార్ట్‌నర్ అన్నారు. సైన్ 20వ వార్షికోత్సవాన్ని స్మరించుకోండి.విసి ఔట్‌లుక్‌లో బుల్లిష్‌నెస్‌కి కారణం ఈ రంగం అందిం చిన వృద్ధి అవకాశాలు రెండూ - బడ్జెట్‌ల మద్దతుతో అభివృద్ధి చెందుతున్న పరిపక్వ తతో ప్రభుత్వం మొదటిసారిగా 10 సంవత్సరాల స్పేస్‌పై విధానాన్ని విడుదల చేయడంతో. పెట్టుబడి పెట్టే సంస్థల వ్యాపార నమూనాలు. "దేశీయ ఎగుమతి మార్కెట్‌లను పరిశీలించడం ద్వారా ఏరోస్పేస్ డిఫెన్స్‌కు డిమాండ్ అంచనా వేసిన 8% సంవత్సరానికి 20%-25% వృద్ధిని దాటగలదని మేము విశ్వసిస్తున్నాము" అని గోద్రెజ్ బోయ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలోని ఏరోస్పేస్ బిజినెస్ హెడ్ మానెక్ బెహ్రామ్‌కమ్‌డిన్ అన్నారు. జ్యూస్ న్యూమెరిక్స్ సిఇఓ బసంత్ గుప్తా మాట్లాడుతూ, రక్షణ సంస్థలు ఇప్పుడు సాధారణవాదులుగా ఉండటానికి ప్రయత్నించకుండా వారి నైపుణ్యం ఉన్న ప్రాంతంలోకి




ఎలా లోతుగా వెళ్తున్నాయి. "కస్టమర్ ఏకాగ్రత సమస్యను ఎదుర్కోవటానికి మేము పౌర సైనిక అనువర్తనాల కోసం ద్యూయల్ యూజ్ టెక్నాలజీ ఉత్పత్తులను తయారు చేస్తాము" అని ఐడియాఫోర్జ్ సిఇఓ రాహుల్ సింగ్ అన్నారు.

1) ఖచ్చితత్వం, సామర్థ్యం జీవితచక్ర నిర్వహణను మెరుగుపరచడానికి కృత్రిమ మేధస్సుతో నడిచే మోడలింగ్‌తో నిర్మాణాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి ప్రయత్నిస్తున్న ఎక్స్‌పోనెన్షియాలిస్ట్‌లు.
2) డెక్కన్ క్రెస్ట్ ఇంజినీరింగ్ పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి రసాయన థర్మల్ పునరుద్ధరణను ఉపయోగించి ఫౌండ్రీలలో ఉపయోగించే ఇసుకను రీసైకిల్ చేయడానికి ఒక పరిష్కారాన్ని అభివృద్ధి చేస్తోంది
3) గాలియం నైట్రైడ్ టెక్నాలజీని ఉపయోగించి సెమీకండక్టర్లను అభివృద్ధి చేస్తున్న మ్యాటర్‌వేవ్ టెక్నాలజీస్ ..4)ముంబై సెమీకండక్టర్స్ ఇది బహుళ ప్లాట్‌ఫారమ్‌లలో తదుపరి తరం గ్లోబల్ నావిగేషన్ రేడియో ఫ్రీక్వెన్సీ రిసీవర్ చిప్‌ను నిర్మిస్తోంది

సైన్, 20 సంవత్సరాల శ్రేష్ఠతను జరుపుకుంటుంది, జాతీయ ప్రాధాన్యతలను పరిష్కరించే, భారతదేశ వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించే ప్రపంచ ప్రభావాన్ని పెంచే స్టార్టప్‌ల పోషణకు కట్టుబడి ఉంది. "సైన్ ఆకర్షించే కంపెనీల రకాల గురించి నేను చాలా సంతోషిస్తున్నాను" అని ఐడియాఫోర్జ్ సిఇఓ అంకిత్ మెహతా అన్నారు - బహుశా భారతదేశపు అత్యంత ప్రసిద్ధ డ్రోన్ తయారీదారు.సైన్ గత 20 సంవత్సరాలుగా 80% కంటే ఎక్కువ మనుగడ రేటుతో 245 స్టార్ట్-అప్‌లకు మద్దతునిచ్చింది-అభివృద్ధి ప్రారంభ-దశలో ఉన్న స్టార్టప్‌లలో తక్కువ మనుగడ రేటు ను పరిగణనలోకి తీసుకుంటే ఇది ఒక అద్భు తమైన ఫీట్. సైన్ భవిష్యత్తు ఫోకస్ ప్రాంతాలు భారతదేశం పురోగతిని స్వావలం బనను నడిపించే భారతదేశానికి 'ఇన్నోవేషన్ నేషన్'గా దోహదపడే పెద్ద సంఖ్యలో పరివర్తన, అధిక-ప్రభావ సాంకేతిక ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి ఐఐటి బాంబే నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

## ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



న్యూఢిల్లీ-నవభూమి:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రాను సోమవారం కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆర్బీఐకి ఈయన 26వ గవర్నర్ కానున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగుస్తున్నది. ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది.ఈ మేరకు కేబినెట్ నియామకాల కమిటీ లైన్‌క్లియర్ చేసింది. బుధవారం (డిసెంబర్ 11) నుంచి మూడేండ్లపాటు ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు. ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు.

**33 ఏండ్లలో..**

33 ఏండ్ల తన కెరియర్‌లో ఎన్నో ప్రభుత్వ రంగ శాఖల్లో మరెన్నో బాధ్యతల్ని మల్హోత్రా నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు. విద్యుత్తు, ఆర్థిక, పన్నులు, ఐటీ, గనులు తదితర రంగాల్లో సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తుండగా, అంతకుముందు ఆర్థిక సేవల కార్యదర్శిగా ఉన్నారు. ముఖ్యంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరించారు.

**నేడు దాస్ పదవీ విరమణ**

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. రిజర్వ్ బ్యాంక్ 25వ గవర్నర్‌గా 6 ఏండ్లు పనిచేసిన ఆయన.. అప్పటి గవర్నర్ ఊర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతో 2018 డిసెంబర్ 12న ఈ పదవిలోకి వచ్చారు. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. కేంద్ర ఆర్థిక శాఖలోని వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ క్రమంలోనే 8 కేంద్ర బడ్జెట్లలో భాగస్వాములయ్యారు. ఇక అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్‌లో రెండుసార్లు టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా దాస్ అగ్రస్థానాల్లో నిలవడం విశేషం.

**కేంద్రానికి దన్నుగా..**

గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ వైఖరితో ఆర్బీఐ-కేంద్రం మధ్య దూరం పెరిగిన వేళ దాస్‌ను మోదీ సర్కారు తీసుకొచ్చింది. నిజానికి అప్పటికే దాస్ రిటైరైపోయారు. ఈ క్రమంలో తనపై కేంద్ర పెద్దలు పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికప్పుడు నిలబెట్టుకుంటూపోయిన దాస్.. ఆర్బీఐ మిగులు నగదు నిల్వలను కేంద్ర ఖజానాకు తరలించడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకున్నది. అంతేగాక ఏటా కేంద్రానికి భారీగా డివిడెండ్లనూ అందించారు. గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ఏకంగా మునుపెన్నడూలేనివిధంగా రూ. 2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను అప్పజెప్పారు.
నిజానికి వీటిని వ్యతిరేకించే నాడు ఆర్బీఐ గవర్నర్ పదవికి పటేల్ రాజీనామా చేయడం గమనార్హం. ఇక కరోనా సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించడం, ఆ తర్వాత విజృంభించిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు అంతే స్థాయిలో పెంచడం, వృద్ధి-ధరల మధ్య సమన్వయం కోసం సుదీర్ఘకాలం వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచడం దాస్‌కే చెల్లింది. 2016లో పాత పెద్ద నోట్ల రద్దు అంశంలోనూ నాటి ఆర్బీఐ గవర్నర్ పటేల్ కంటే దాసే కీలకపాత్ర పోషించడం విశేషం.

## రూపాయి ధమాల్



న్యూఢిల్లీ-నవభూమి:భారత కరెన్సీ విలువ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి క్షీణించింది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ సోమవారం 20 పైసలు నష్టపోయి 84.86 వద్ద ముగిసింది. గడిచిన నెల రోజులకు పైగా కాలంలో (నవంబరు 6 తర్వాత) రూపాయికిదే అతిపెద్ద ఒక్కరోజు పతనం. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల, ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. దిగుమతిదారులు, విదేశీ బ్యాంకుల నుంచి డాలర్‌కు డిమాండ్ నెలకొనడంతో రూపాయి మరికొద్ది రోజులు బలహీనంగానే ఉండనుందని ఫారెక్స్ వర్గాలు అభిప్రాయపడ్డాయి. కాగా, అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒక దశలో 0.89 శాతం పెరిగి 71.75 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.

## టాటా మోటార్స్, కియ కార్ల ధరలు పెంపు

న్యూఢిల్లీ-నవభూమి: టాటా మోటార్స్, కియ ఇండియా కార్ల ధరలు పెంచుతున్నట్లు ప్రకటించాయి. టాటా మోటార్స్.. ఎలక్ట్రిక్ వాహనాలు సహా అన్ని ప్యాసింజర్ కార్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు వెల్లడించగా కియ ఇండియా తన ఉత్పత్తుల ధరలను 2 శాతం మేర పెంచుతున్నట్లు తెలిపింది. పెంచిన ధరలు జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఇరు సంస్థలు తెలిపాయి. ముడి సరుకుల ధరలు పెరిగిపోవటంతో కార్ల ధరలు పెంచకతప్పటం లేదని పేర్కొన్నాయి. ఇప్పటికే మారుతి సుజుకీ, హ్యుండ య్, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్, బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, ఆడి ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.

## శ్రీసిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్లాంట్



న్యూఢిల్లీ-నవభూమి: ఆంధ్రప్రదేశ్‌లో మరో బహుళ జాతి సంస్థ (ఎంఎన్‌సీ) కొలువు తీరనుంది. దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ ఉపకరణాల దిగ్గజం ఎల్‌జీ గ్రూప్ అనుబంధ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా' శ్రీసిటీ లేదా దానికి సమీపంలో ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. రూ.15,000 కోట్ల పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) కోసం సెబీకి సమర్పించిన ముసాయిదా పత్రం (డీఆర్‌హెచ్‌పీ)లో కంపెనీ ఈ విషయం తెలిపింది. ఈ ప్లాంట్ ఏర్పాటు కోసం 300 ఎకరాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్టు సమాచారం. ఈ ప్రాజెక్టు కోసం ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా రూ.7,000 కోట్ల వరకు ఖర్చు చేయనుంది. ఇందులో రూ.5,000 కోట్లు కంపెనీ నేరుగా పెట్టుబడి పెడుతుంది. మిగతా రూ.2,000 కోట్ల పెట్టుబడులు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్‌కు విడిభాగాలు సరఫరా చేసే కంపెనీల నుంచి వస్తాయి. ఈ ప్రాజెక్టు అమలుకు నోచుకుంటే నేరుగా 1,500 మందికి ఉద్యోగావకాశాలు ఏర్పడతాయని అంచనా.

**ఎందుకంటే?**

ఎజీ ఎలక్ట్రానిక్స్ ఇండియాకు ఇప్పటికే వివిధ గృహోపకరణాల ఉత్పత్తి కోసం ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా, మహారాష్ట్రలోని పుణెల్లో రెండు ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి. ఈ ప్లాంట్ల స్థాపిత సామర్థ్యం 1,39,90,000 యూనిట్లుగా ఉంది. దక్షిణ భారత మార్కెట్ కోసం ఈ రెండు ప్లాంట్ల నుంచే ఉత్పత్తిని తరలించాల్సి వస్తోంది. ఇందుకు రవాణా ఖర్చులతో పాటు వివిధ సరఫరా సమస్యలు ఎదురవుతున్నాయి. శ్రీసిటీలో కొత్త ప్లాంటు ఏర్పాటు ద్వారా ఈ సమస్యలను అధిగమించాలని కంపెనీ భావిస్తోంది. దీనికి తోడు ఈ ప్లాంటులో ఉత్పత్తి చేసే ఏసీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, టీవీలను కంపెనీ ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలని యోచిస్తోంది. ఈ పెట్టుబడి అమలుకు నోచుకుంటే ఒక కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ మన దేశంలో ఇంత పెద్ద మొత్తం పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది. శ్రీసిటీలో ఇప్పటికే బ్లూస్టార్, డైకిన్, హావెల్ వంటి కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు కొలువు తీరాయి. కాగా ఏపీలో ఏర్పాటు చేయనున్న ప్లాంట్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి విధానం కింద ఆర్థికపరమైన ప్రోత్సాహకాలు పొందేందుకు ఆమోదం లభించింది.

## ఇన్వెస్టర్లను హెచ్చరించిన సెబీ.. వీటికి దూరంగా ఉండాలని సూచన



న్యూఢిల్లీ-నవభూమి:మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాస్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే వారిని హెచ్చరించింది. అన్‌లిస్టెడ్ సెక్యూరిటీలను ఆఫర్ చేస్తున్న రిజిస్టర్ కానీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు ఇన్వెస్టర్లు దూరంగా ఉండాలని సెబీ స్పష్టం చేసింది. అలాంటి ప్లాట్‌ఫామ్‌ల ప్రమాదాల గురించి పెట్టుబడిదారులకు హెచ్చరిక జారీ చేసింది.

**తగినంత యంత్రాంగం లేదు**

అలాంటి ప్లాట్‌ఫామ్‌లు ఎలాంటి నియంత్రణ లేదా పర్యవేక్షణ కిందకు రావని సెబీ తెలిపింది. వీటిలో ప్రాథమిక పెట్టుబడిదారుల రక్షణ లేదా పెట్టుబడిదారుల ఫిర్యాదులను పరిష్కరించడానికి యంత్రాంగాలు లేవని ప్రస్తావించింది. అందువల్ల పెట్టుబడిదారులు అటువంటి నమోదుకానీ ప్లాట్‌ఫామ్‌లలో లావాదేవీలను నివారించాలని సూచించింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లేదా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా అధికారం పొందిన ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్‌లను నిర్వహించే నమోదిత స్టాక్ బ్రోకర్ల ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలని పెట్టుబడిదారులకు తెలిపింది.


**నిబంధనల ఉల్లంఘన**

ఇలాంటి క్రమంలో రిజిస్టర్ కాని ప్లాట్‌ఫామ్‌లపై లావాదేవీలకు సంబంధించిన వివాదాల్లో పెట్టుబడిదారులకు తగిన సహాయం చేయడం కూడా కష్టతరంగా మారుతుందని మార్కెట్ రెగ్యులేటర్ వెల్లడించింది. అలాంటి ప్లాట్‌ఫామ్‌లు కంపెనీల చట్టం 2013, నాన్-కన్వర్టబుల్ సెక్యూరిటీలు, మార్కెట్ పద్ధతులపై సెబీ నిబంధనలతో సహా అనేక చట్టాలను ఉల్లంఘిస్తాయని తెలిపింది.

**సెబీ ఆందోళన**

నియంత్రణ పర్యవేక్షణ లేకపోవడం: ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లు %SEBI%చే నియంత్రణ పర్యవేక్షణకు లోబడి ఉండవు. ఇది పెట్టుబడిదారులను తీవ్రమైన నష్టాలకు గురిచేస్తుందని సెబీ మరోసారి తెలిపింది. పెట్టుబడిదారుల రక్షణ లేకపోవడం: ఈ ప్లాట్‌ఫామ్‌లలో చేరిన పెట్టుబడిదారులు రిజిస్టర్డ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పెట్టుబడి పెట్టే వారికి సమానమైన రక్షణను పొందలేరు.

## ఏఎంజీ అమ్మోనియాకు జెంటారి విద్యుత్



హైదరాబాద్ -నవభూమి:మలేషియా ప్రభుత్వ నిర్వహణలోని పెట్రోనాస్ గ్రూప్ అనుబంధ సంస్థ జెంటారి- ఏఎం గ్రీన్ అమ్మోనియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎంజీ అమ్మోనియా) మధ్య ఒక దీర్ఘకాలిక విద్యుత్ సరఫరా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం జెంటారి అనుబంద సంస్థ జెంటారి రెన్యువబుల్స్ ఇండియా కాస్టర్ వన్ ప్రైవేట్ లిమిటెడ్, ఏఎంజీ అమ్మోనియా ఏర్పాటు చేసే గ్రీన్ అమ్మోనియా ప్లాంట్లకు నిరంతరం 650 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేస్తుంది. ఇందుకోసం జెంటారి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 2,400 మెగావాట్లు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న పవన, సౌర విద్యుదుత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది. వీటిని 350 మెగావాట్లు/2,100 మెగావాట్ల ఇంధన స్టోరేజీ ప్లాంట్లతో అనుసంధానం చేసి ఏఎంజీ అమ్మోనియా ప్లాంట్లకు సరఫరా చేస్తారు. ఏఎం గ్రీన్ అమ్మోనియా 2030 నాటికి ఏటా 50 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న గ్రీన్ అమ్మోనియా ప్లాంట్లను ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ సహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలకు ఎగుమతి చేస్తుంది.



# ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే మూత్ర పరీక్ష



**లండన్:నవభూమి:** ఊపిరితిత్తుల క్యాన్సర్ సంకేతాలను ముందుగానే గుర్తించే పరీక్షా విధానాన్ని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పరిశోధకులు అభివృద్ధి చేశారు. మూత్రాన్ని పరీక్షించడం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను గుర్తించవచ్చునని తెలిపారు. ఈ వ్యాధిని తొలి దశలోనే గుర్తించే ఈ విధానం ప్రపంచంలోనే మొదటిది. ప్రస్తుత విధానాల్లో పరీక్షలు చేసినపుడు, వ్యాధి బాగా ముదిరిపోయిన దశలోనే గుర్తించడం సాధ్యమవుతున్నది. అటువంటి సందర్భాల్లో చికిత్సకు అవకాశాలు చాలా పరిమితంగా ఉండటంతోపాటు, ఫలితాలు తక్కువగా ఉంటున్నాయి. మరోవైపు ఈ విధానాలు చాలా ఖరీదైనవి కూడా. ప్రొఫెసర్ లిజిల్జన ఫ్రక్ తెలిపిన వివరాల ప్రకారం, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, ఎర్లీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభ దశల్లో కనిపించే జాంబీ సెల్ ప్రోటీన్స్‌ను గుర్తించే పరీక్షను అభివృద్ధి చేశారు. దెబ్బతిని, శరీరంలో సజీవంగా ఉండే సెల్స్‌నే జాంబీ లేదా సెనెసెంట్ సెల్స్ అంటారు. ఇవి వృద్ధి చెందవు, విడిపోవు. కానీ ఇవి వాటి పరిసరాలను మార్చుతాయి. క్యాన్సర్ అభివృద్ధికి అనువైన పరిస్థితులను సృష్టిస్తాయి. ఊపిరితిత్తుల టిష్యూలోని జాంబీ సెల్స్ విడుదల చేసే ప్రొటీన్లతో ప్రతిచర్య జరపగలిగే ఇంజెక్టబుల్ సెన్సర్‌ను ఈ పరిశోధకులు అభివృద్ధి చేశారు.

## భజే వాయు వేగం.. విమానం కంటే స్పీడ్‌గా వెళ్లే ట్రైన్!

### గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగం




**హైదరాబాద్– న్యూఢిల్లీ–నవభూమి:** విమానంలో గంటకు 800 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలం. రైల్లో అయితే 100 కిలోమీటర్లే ఎక్కువ. అయితే, చైనాలో త్వరలో అందుబాటులోకి రానున్న వినూత్న రైళ్లు గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవట. మాగ్లెవ్ ట్రైన్ నెట్‌వర్క్ సాయంతో ప్రయాణించే ఈ రైళ్లను టీ–ఫ్లైట్స్‌గా పిలుస్తున్నారు.

**ఏమిటీ మాగ్లెవ్ ట్రైన్ నెట్‌వర్క్?**

సాధారణంగా రైళ్ల వేగాన్ని రెండు అంశాలు నియంత్రిస్తాయి. పట్టాలు–రైలు చక్రాల మధ్య ఘర్షణ ఒకటైతే, రెండోది ప్రయాణంలో రైలుకు ఎదురుగా వచ్చే గాలి. ఈ రెండింటికీ చెక్ పెడుతూ రైలు వేగాన్ని అమాంతం పెంచే సరికొత్త నెట్‌వర్క్‌నే 'మాగ్లెవ్ ట్రైన్ నెట్‌వర్క్'గా పిలుస్తున్నారు.

**స్పీడ్ ఎలా సాధ్యమంటే?**

మాగ్లెవ్ ట్రైన్ నెట్‌వర్క్ విధానంలో రైలు ఓ టన్నెల్ వంటి హైపర్‌లూప్ నిర్మాణం గుండా ప్రయాణిస్తుంది. అంటే గాలి నుంచి వచ్చే నిరోధకత తగ్గుతుందన్న మాట. ఇక, ఈ విధానంలో ప్రయాణించే ట్రైన్‌కు చక్రాలు అనేవి ఉండవు. పట్టాలపై మ్యాగ్నెట్స్ (అయస్కాంతాలు) ఉంటాయి. అలా రైలు కింద ఉన్న ప్రత్యేక మ్యాగ్నెట్స్‌కు పట్టాలపై ఉండే మ్యాగ్నెట్స్‌తో వికర్షణ ఏర్పడి రైలు వేగాన్ని అందుకొంటుంది.

**ఇప్పటికే నిర్మాణాలు**

షాంఘై మాగ్లెవ్‌లో ఒక్కో రైలు గంటకు 431 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంటే, చాంగ్‌షా మాగ్లెవ్‌లో ఒక్కో రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నది. అయితే, త్వరలో నిర్మించనున్న కొత్త మాగ్లెవ్ ట్రైన్ నెట్‌వర్క్‌లో రైలు వేగాన్ని గంటకు వెయ్యి కిలోమీటర్లు దాటించాలని ఇంజినీర్లు కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఈ నిర్మాణాలు ప్రారంభమైనట్టు 'గ్లోబల్ టైమ్స్' వెల్లడించింది.

## అసద్‌కు రష్యా ఆశ్రయం

### మహిళలకు డ్రెస్ కోడ్ విధించబోం: సిరియా రెబల్స్



**డమాస్కస్–నవభూమి:** సిరియాలో తిరుగుబాటుదళాల ఆక్రమణతో దేశాన్ని వీడిన మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అస్సద్‌కు రష్యా రాజకీయ ఆశ్రయం కల్పించింది. అసద్, ఆయన కుటుంబ సభ్యులు ఎక్కడికి వెళ్లారన్న దానిపై వస్తున్న ఊహాగానాలపై సోమవారం రష్యా స్పష్టతనిచ్చింది. అసద్‌కు ఆశ్రయం కల్పించటంపై అధ్యక్షుడు పుతిన్ వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి మీడియాకు తెలిపారు. అధ్యక్షుడు పుతిన్, అసద్‌కు మధ్య భేటీ జరిగే అవకాశం లేదని అన్నారు. ఏ ప్రదేశంలో అసద్, ఆయన కుటుంబ సభ్యులు ఆశ్రయం పొందారన్న వివరాలు వెల్లడించడానికి 'క్రెమ్లిన్' నిరాకరించింది. ఇదిలా ఉండగా, సిరియాను పూర్తిగా తమ ఆధీనంలో తీసుకున్న రెబల్స్ తాజాగా కీలక ప్రకటన చేశారు. సిరియాలో మహిళలకు మతపరమైన డ్రెస్ కోడ్ విధించబోమని, దేశంలో మహిళల వ్యక్తిగత స్వేచ్ఛలో కలుగజేసుకోమని రెబల్స్ స్పష్టం చేశారు.

**అసద్ 'ఫ్యామిలీ బంకర్'లో ఖరీదైన కార్లు**

అధ్యక్షుడి నివాసానికి సంబంధించి కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో విడుదలయ్యాయి. ఓ వీడియోలో మాజీ అధ్యక్షుడి 'ఫ్యామిలీ బంకర్' దృశ్యాలు బయటకొచ్చాయి. అధ్యక్షుడికి సంబంధించిన ప్రైవేట్ గ్యారేజీలో కోట్ల రూపాయల విలువైన పోర్ష్, లాంబోర్గిని, ఫెరారీ, మెర్సిడెజ్–బెంజ్, ఆడీ వంటి ఖరీదైన కార్లు ఉన్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఆందోళనకారులు అసద్ ఇంట్లోని రహస్య సొరంగ మార్గాన్ని గుర్తించారని, అందులో బంగారు ఆభరణాలు, ఆయుధాల నిల్వలు భారీగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. అధ్యక్షుడి నివాసం లోపల భారీ సొరంగం, దాని చివర్లో చెల్లాచెదురుగా పడి వున్న పెట్టెలు, వస్తువులు కనిపిస్తున్నాయి.

**ఇజ్రాయెల్ దాడులు**

సిరియాలో చోటుచేసుకున్న పరిణామాల్ని ఆహ్వానించిన ఇజ్రాయెల్.. ఆ దేశంలో అనుమానిత రసాయన ఆయుధాలు, దీర్ఘశ్రేణి రాకెట్ల కేంద్రాలపై వైమానిక దాడులు నిర్వహించింది. రసాయన ఆయుధాలు, రాకెట్లు తీవ్రవాదుల చేతుల్లో పడకూడదన్న ఉద్దేశంతో ఈ దాడులు జరిపినట్టు ఆ దేశం చెప్పింది. సిరియా అసద్ నియంతృత్వ పాలన నుంచి విముక్తి పొందడంతో విదేశాలకు శరణార్థులుగా తరలివెళ్లిన వారు కూడా సంబరాల్లో మునిగిపోయారు. ఫ్రాన్స్, బెల్జియం, ఫిన్లాండ్, యూకే, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, జర్మనీ వంటి దేశాల్లో సిరియన్లు ఆ దేశ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. తమకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఈ రోజు కోసమే తాము 14 ఏండ్లుగా ఎదురుచూస్తున్నామని చెప్తున్నారు. సిరియాలో నియంతృత్వ పాలన కారణంగా దాదాపు 70 కోట్ల మంది సిరియన్లు దేశం విడిచారు.

## చేతబడి నెపంతో 110 మంది వృద్ధుల ఊచకోత


**మెక్సికో సిటీ–నవభూమి:** చేతబడి చేసి తన బిడ్డను అనారోగ్యం పాల్జేశారన్న అనుమానంతో హైతీలోని నేర సామ్రాజ్యానికి చెందిన ఓ ముఠా నాయకుడు రాజధాని సిటి సోలీల్‌లోని మురికివాడలో నివసించే దాదాపు 110 మంది వృద్ధులను గత వారాంతంలో హతమార్చినట్లు జాతీయ మానవ హక్కుల రక్షణ వ్యవస్థ(ఆర్ఎన్‌డీడీహెచ్) వెల్లడించింది. మృతులందరూ 60 ఏళ్లు పైబడినవారేనని హక్కుల సంస్థ పేర్కొంది. తన బిడ్డ అనారోగ్యానికి గురికావడంతో వార్ఫ్ జెరెమీ అనే గ్యాంగుకు చెందిన నాయకుడు మోనెల్ మికనో ఫెలిక్స్ ఈ ఊచకోతకు ఆదేశించినట్లు సంస్థ వివరించింది. మురికివాడకు చెందిన వృద్ధులు చేసిన చేతబడి వల్లే బిడ్డకు హాని జరిగిందని వూడో పూజారి ఆరోపించడంతో ఫెలిక్స్ ఈ దారుణానికి పాల్పడినట్లు హక్కుల సంస్థ పేర్కొంది.

## ఇంట్రస్టింగ్ పోస్ట్స్... 'పుష్ప'ని ఫుల్‌గా వాడేస్తోన్న ఆప్ - బీజేపీ!





**న్యూఢిల్లీ–నవభూమి:**" సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతుందని అంటున్నారు. రికార్డ్ స్థాయిలో కలెక్షన్స్ రాబడుతూ.. అన్ని భాషల్లోనూ హల్ చల్ చేస్తోందని చెబుతున్నారు. ఈ సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ 'పుష్ప–2' పోస్టర్స్‌ని అటు ఆప్, ఇటు బీజేపీ ఫుల్ గా వాడేస్తున్నారు. "పుష్ప–2" సినిమా ఏపీ రాజకీయాల్లో సరికొత్త సందడి తీసుకొచ్చిందని చెబుతున్న వేళ.. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే ఢిల్లీలోనూ సందడి చేస్తుంది. ఇందులో భాగంగా.. ఆ సినిమా స్టిల్స్ తో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ల మధ్య పోస్టర్ వార్ మొదలైంది. పెద్ద టాస్కే ఇచ్చారా? దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికల సందడికి సిద్ధమవుతున్న వేళ రెండు రాజకీయ పార్టీలూ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ప్రజలను ఆకర్షించేందుకు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారని అంటున్నారు. ఈ క్రమంలో 'పుష్ప–2' సినిమాలోని ఫేమస్ డైలాగ్స్ (తగ్గేదేలే, రప్పా రప్పా) ని ఫుల్ గా వాడేస్తున్నాయి. ఇందులో భాగంగా... 'పుష్ప–2' లోని హీరో ఫోజులో ఉన్న కేజ్రీవాల్... భుజంపై చీపురు పెట్టుకుని ఉన్నారు. నాలుగోసారి అధికారం తమదే అనే అర్థంలో ఆ పోస్టర్ ను రూపొందించారు. ఈ సందర్భంగా... "కేజ్రీవాల్ ఝుకేగా నహీ (తగ్గేదేలే)" అంటూ పోస్టర్‌ను వదిలారు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. .ప్రస్తుతం నంబర్ 1 టెస్టు బ్యాట్స్ మన్ అతడే మరోపక్క ఆమ్ ఆద్మీకి ధీటుగా అన్నట్లుగా భారతీయ జనతాపార్టీ కూడా ఓ పోస్టర్ విడుదల చేసింది. ఇందులో భాగంగా.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ్ ను పుష్ప క్యారెక్టర్ తరహాలోనే కుర్చీలో కూర్చున్నట్లు రూపొందించి.. "అవినీతిపరులను అంతం చేస్తామంటూ.. రప్పా – రప్పా" అని రాసి ఉన్న పోస్టర్ ను విడుదల చేసింది. దీంతో... ఢిల్లీ రాజకీయంలో 'పుష్ప–2' మేనియా ఆసక్తిగా మారింది. కాగా...ఆప్ 2013, 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచింది. ఇదే క్రమంలో ఈసారి కూడా అధికారాన్ని కాపాడుకోవాలని ప్రయత్నాలు చేస్తుంది. మరోవైపు ఎన్నాళ్ల నుంచో అందని ద్రాక్షగా ఉన్న ఢిల్లీ పీఠాన్ని ఈసారైనా దక్కించుకోవాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది.

## రూ.10 కోట్ల స్కాం చేసిన ఆఫీస్ ప్యూన్



**న్యూఢిల్లీ–నవభూమి:** ఆలోచనలు సరిగా లేనోడు ఎంత చిన్నస్థాయిలో ఉన్నప్పటికి.. తప్పుడు ఆలోచనలు మాత్రం పెద్దగా ఉంటాయి. ఆ మాటకు నిదర్శనంగా ఉంటుంది ఇప్పుడు చెప్పే ఉదంతం. మధ్యప్రదేశ్ లో వెలుగు చూసిన ఒక ఉదంతం ఇప్పుడు సంచలనంగా మారింది. కారణం.. అక్కడి ప్రభుత్వ ఆఫీసులో ప్యూన్ గా పని చేసే వ్యక్తి ఏకంగా రూ.10కోట్ల కుంభకోణానికి పాల్పడటం ఇప్పుడు షాకింగ్ గా మారింది. మధ్యప్రదేశ్ విత్తన ధ్రువీకరణ సంస్థలో ప్యూన్ గా పని చేసే బ్రిజేంద్రదాస్ నామ్ దేవ్ అనే వ్యక్తి మరో ఐదుగురితో కలిసి రూ.10 కోట్ల స్కాంకు పాల్పడ్డాడు. ప్యూన్ గా పని చేసే దాస్ ను డ్రాయింగ్.. డిస్బర్సింగ్ అధికారిగా పేర్కొంటూ బ్యాంకుల్లో పని చేస్తున్న మరికొందరు నిందితుల సాయంతో ఈ భారీ స్కెచ్ వేశారు. విత్తన ధ్రువీకరణ విభాగానికి చెందిన నకిలీ పత్రాలు.. డాక్యుమెంట్లను చూపించి రూ.10 కోట్లను అతని ఖాతాకు బదిలీ చేశారు. పెద్ద టాస్కే ఇచ్చారా? ఆ తర్వాత.. ఈ భారీ మొత్తాన్ని వేర్వేరుగా 50 ఖాతాలకు మళ్లించారు. ఆ డబ్బుల్ని ప్రభుత్వం నుంచి లబ్ధి పొందేందుకు వీలుగా భూములు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారు. అలా కొనుగోలు చేసిన భూమిలో జాతీయ పశు సంవర్ధక పథకం కింద ప్రాజెక్టులను స్టార్ట్ చేసి.. రాయితీలను పొందాలన్న ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా శాఖాపరమైన ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నకిలీ ఫైళ్లు.. సీళ్లను సైతం తయారు చేశారు. తాము పక్కాగా ప్లాన్ చేసినట్లుగా నిందితులు భావించినప్పటికీ.. విత్తన ధ్రువీకరణ అధికారి సుఖ్ దేవ్ ప్రసాద్ అహిర్వార్ కు సందేహం రావటంతో మొత్తం ప్లాన్ బెడిసికొట్టింది. ఆయన పోలీసులకు కంప్లైంట్ ఇవ్వటం.. వారు రంగంలోకి దిగటంతో మొత్తం వ్యవహారం వెలుగు చూసింది. వెంటనే.. నిందితుల బ్యాంక్ ఖాతాల్ని స్తంభింపజేసి.. వారి వద్ద ఉన్న నకిలీ పత్రాలు.. భూములను స్వాధీనం చేసుకున్నారు.

## ట్రంప్ టీమ్‌లో మరో ఇండియన్-అమెరికన్... ఎవరీ హర్మీత్?



**న్యూఢిల్లీ–నవభూమి:** ట్రంప్ 2.0 క్యాబినెట్ లో ఇప్పటికే ముగ్గురు (కాష్ పటేల్, తులసీ గబ్బర్డ్, వివేక్ రామస్వామి) ఉండగా... భారతీయ సంతతికి చెందిన నాల్గవ వ్యక్తి పేరు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందులో భాగంగా... హర్మీత్ కె.ధిల్లాన్ ను పౌర హక్కుల సహాయ అటార్నీ జనరల్ గా నియమించారు. ఈ విషయాన్ని ట్రూత్ వేదికగా వెల్లడించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి.. త్వరలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న ట్రంప్.. తన ప్రభుత్వ ఏర్పాటుకు ముమ్మరంగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మరో భారతీయ అమెరికన్ కు తన పాలకవర్గంలో చోటు కల్పించారు. పౌర హక్కుల సహాయ అటార్నీ జనరల్ గా హర్మీత్ ను నియమించారు. ఈ సందర్భంగా స్పందించిన ట్రంప్... అమెరికా డిపార్ట్మెంట్ ఆఫ్ జస్టిస్ లో సివిల్ రైట్స్ కోసం అసిస్టెంట్ అటార్నీ జనరల్ గా హర్మీత్ కె. ధిల్లాన్ ను నామినేట్ చేయడం ఎంతో సంతోషంగా ఉందని.. తన వృత్తి జీవితంలో పౌర హక్కులను కాపాడేందుకు ఆమె ఎంతో కృషి చేశారని తెలిపారు. దేశంలోని అగ్రశ్రేణి న్యాయవాదుల్లో ఆమె ఒకరని.. కోవిడ్ సమయంలో ప్రార్థనలూ చేసుకోకుండా అడ్డుకోవడంపై న్యాయపరంగా పోరడారని.. ఈ కొత్త పదవిలో రాజ్యాంగ, పౌర హక్కులను, ఎన్నికల చట్టాలను న్యాయపరంగా అమలుచేస్తారని నమ్ముతున్నట్లు డొనాల్డ్ ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నంబర్ 1 టెస్టు బ్యాట్స్ మన్ అతడే ఎవరీ హర్మీత్ ధిల్లాన్..? భారతదేశంలోని చండీగఢ్ లో జన్మించిన హర్మీత్.. చినతనంలోనే తల్లితండ్రులతో కలిసి అమెరికాకు వెళ్లారు. నార్త్ కరోలినా స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ మ్యాథమిటిక్స్ లో ఉన్నత పాఠశాల విద్యను.. అనంతరం.. డార్ట్ మౌత్ కాలేజీ నుంచి క్లాసికల్ లిటరేచర్ లో బీఏ డిగ్రీని అభ్యసించారు. తర్వాత వర్జీనియా యూనివర్శిటీ నుంచి లా డిగ్రీ పొందారు. 1993లో యునైటెడ్ స్టేట్స్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ ఫర్ ది ఫోర్త్ సర్క్యూట్ లో క్లర్క్ గా చేరారు. ఆ తర్వాత 1994–1998 వరకూ షీర్మాన్ %ం% స్టెర్లింగ్ లో అసోసియేట్ గా పనిచేశారు. ఈ క్రమంలో... 2006లో సొంతంగా ధిల్లాన్ లా గ్రూప్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. గత ఏడ్డాది రిపబ్లికన్ జాతీయ కమిటీ అధ్యక్ష పదవిలో పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

## ఒక్క రోజు జపాన్ స్కూల్‌లో కూర్చోవాలంటే రూ.17 వేలు..!



**జపాన్ –నవభూమి:** జపాన్ అన్ని రంగాల్లోనూ దసుకు పోతుంది. ఒకానొక సమయంలో అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న జపాన్ ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాతో పాటు చైనా ఇంకా పలు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలతో పోటీగా నిలుస్తూ దూసుకు పోతుంది. అందుకు ప్రధాన కారణం అక్కడ విద్యార్థులకు అందిస్తున్న విద్య అంటూ ఒక సర్వేలో వెల్లడి అయ్యింది. ఆసియాలోనే అత్యుత్తమ విద్యను అందిస్తున్న దేశాల్లో జపాన్ ముందు వరుసలో ఉంది. ఈ విషయాన్ని పలు సంస్థలు నిర్థారించాయి. అందుకే ఆ దేశంకు వెళ్లి విద్యా వ్యవస్థను చూడటం కోసం, అధ్యయనం చేయడం కోసం వెళ్తున్నారు. దేశంలో 3.28 లక్షల బీటెక్ సీట్లు మనవే.. టాప్ స్టేట్స్ లిస్ట్ ఇదే! జపాన్‌కి ప్రతి నెల వందల సంఖ్యలో ఇతర దేశాలకు చెందిన ప్రభుత్వ ప్రతినిధులు, ప్రైవేట్ విద్యాసంస్థల వారు సందర్శకులుగా వెళ్తున్నారు. వారు అక్కడి విద్యా వ్యవస్థ గురించి తెలుసుకోవడం కోసం ఆసక్తి చూపిస్తూ ఉన్నారు. అలాంటి వారి ఆసక్తిని క్యాష్ చేసుకోవడం కోసం జపాన్‌కి చెందిన ఒక సంస్థ కొత్త ప్లాన్‌తో ముందుకు వచ్చింది. ఇతర దేశాల నుంచి వచ్చే వారు జపాన్ విద్యా వ్యవస్థను తెలుసుకునేందుకు ఇబ్బంది పడకుండా వారికి సర్వీస్ చేయడంతో పాటు, తాము లాభపడే విధంగా ఒక బిజినెస్‌ను సదరు సంస్థ ప్లాన్ చేయడం జరిగింది. ఉండకోయ అనే జపనీస్ సంస్థ అక్కడి విద్యా సంస్థలతో ఒప్పందాలు చేసుకుని విజిటర్స్‌కి ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి విద్యా వ్యవస్థను పరిచయం చేస్తూ ఉన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులు ముందస్తుగానే ఆన్ లైన్ ద్వారా ఆ సంస్థతో చర్చలు జరిపి, అన్ని వివరాలు అడిగి తెలుసుకుని బుక్ చేసుకోవచ్చు. జపాన్‌లో ల్యాండ్ అయినప్పటి నుంచి అక్కడి విద్యా విధానంను గురించి వివరాలు తెలియజేయడం, అక్కడి విద్యాసంస్థలను తిప్పి చూపించడం వంటివి చేస్తారు. ఒక రోజు మొత్తం మొత్తం స్కూల్ లో కూర్చుని టీచర్స్ చెప్పే పాటలు వినేందుకు సైతం ఈ సంస్థ ఏర్పాట్లు చేస్తుంది. అలా చేసినందుకు గాను సదరు సంస్థకు విజిటర్స్ రూ.17 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క రోజు జపాన్ క్లాస్ రూం అనుభవం పొందాలి అంటే రూ.17 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అంత ఖర్చు పెట్టుకుని అక్కడకు వెళ్లిన వారికి ఈ మొత్తం పెద్ద లెక్క కాదు. అందుకే వారు ప్రతి రోజు ఈ వ్యాపారంలో భారీగా లాభాలను పొందుతున్నారని తెలుస్తోంది. మొత్తానికి తెలివి ఉంటే ఎలా అయినా సంపాదించవచ్చు అని ఈ సంస్థ మరోసారి నిరూపించింది. విదేశాల నుంచి వచ్చిన వారికి సర్వీస్ చేసినట్లు ఉంది, సంపాదన క్రియేట్ అవుతుంది. ఇది చాలా మంచి బిజినెస్ ఐడియాగా స్థానిక మీడియా సంస్థలు కథనాల్లో

## బోయింగ్ సంస్థలో ఉద్యోగుల తొలగింపు



**సియాటిల్ –నవభూమి:** అమెరికాలోని బోయింగ్ సంస్థలో భారీ స్థాయిలో ఉద్యోగుల్ని తొలగించారు. వాషింగ్టన్, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో ఉన్న అదనపు ఉద్యోగుల్ని తీసివేశారు. సుమారు 17 వేల మందిని తొలగించే పనిలో బోయింగ్ సంస్థ ఉన్నది. వాషింగ్టన్ రాష్ట్రంలో 400 మంది, కాలిఫోర్నియా రాష్ట్రంలో 500 మంది బోయింగ్ ఉద్యోగుల్ని తొలగించారు. ఆర్థికపరమైన, రెగ్యులేటరీ సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఆ సంస్థ ఉద్యోగుల్ని క్రమపద్ధతిలో తొలగించనున్నట్లు గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. రాబోయే కొన్ని నెలల్లో సుమారు పది శాతం మంది ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నవంబర్‌లోనే ఉద్యోగులకు సమాచారాన్ని అందజేశామని సీఈవో కెల్లి ఓర్ట్‌బర్గ్ తెలిపారు. ఇంజినీర్ల నుంచి రిక్రూటర్ల వరకు, విశ్లేషకులను కూడా తొలగించినట్లు చెప్పారు. దీని వల్ల కమర్షియల్, డిఫెన్స్, గ్లోబల్ సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. తొలగించిన ఉద్యోగులు.. పేరోల్‌లో రెండు నెలల పాటు ఉంటారన్నారు. వాళ్లకు హెల్త్ ఇన్సూరెన్సు లాంటి సౌకర్యాలు మరో మూడు నెలలు పాటు ఉంటాయన్నారు. 2018, 2019 సంవత్సరాల్లో బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలు కూలిపోవడం వల్ల ఆర్లింగ్టన్, వర్జీనియాలోని సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

## రష్యాతో 4 బిలియన్ల డాలర్ల డీల్.. లాంగ్ రేంజ్ రేడార్ సిస్టమ్ కొనుగోలు



**న్యూఢిల్లీ–నవభూమి:** రష్యాతో భారీ రక్షణ ఒప్పందం కుదుర్చుకోనున్నది భారత ప్రభుత్వం. సుమారు 4 బిలియన్ల డాలర్ల ఖరీదైన ఆ ఒప్పందం తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. లాంగ్ రేంజ్ వార్నింగ్ రేడార్ వ్యవస్థను రష్యా నుంచి భారత్ కొనుగోలు చేయనున్నది. ఆ ఒప్పందానికి చెందిన సంప్రదింపులు అడ్వాన్స్‌డ్ దశలో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అల్మాజ్–ఆంటే కార్పొరేషన్ కంపెనీ వోరోనేజ్ రేడార్‌లను ఉత్పత్తి చేస్తున్నది. ఏరోస్పేస్ ఎక్విప్మెంట్, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ సిస్టమ్స్, రేడార్ల ఉత్పత్తిలో ఆ సంస్థ అగ్రస్థానంలో ఉన్నది. అయితే మిస్సైల్ బెదిరింపుల్ని గుర్తించి, ట్రాక్ చేసేందుకు సామర్థ్యాన్ని పెంచుకోవాలని భారత్ భావిస్తున్నది. ఈ నేపథ్యంలోనే సుదీర్ఘ దూరం నుంచి క్షిపణుల కదలికల్ని రేడార్లతో పసికట్టేందుకు ఈ కొనుగోలు చేపట్టనున్నారు. దాదాపు 8 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బాలిస్టిక్ క్షిపణులు, విమానాలను వోరోనేజ్ రేడార్ వ్యవస్థ గుర్తిస్తుందని అధికారులు అంటున్నారు. కొన్ని దేశాల వద్దే ఉన్న ఇలాంటి టెక్నాలజీని ఇప్పుడు భారత్ కూడా సొంతం చేసుకోనున్నట్లు రష్యా చెబుతోంది. ఇటీవల అల్మేజ్–ఆంటే బృందం భారత్‌లో పర్యటించింది. మేకిన్ ఇండియాలో భాగంగా సుమారు 60 శాతం రేడార్ వ్యవస్థను భారతీయ కంపెనీల ఉత్పత్తులతోనే నిర్మించనున్నారు. కర్నాటకలోని చిత్రదుర్గలో దీన్ని ఇన్‌స్టాల్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇక్కడ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ , ఏరోస్పేస్ సౌకర్యాలు ఉన్నాయి.

## చిన్మయ్ కృష్ణదాస్‌పై బంగ్లాదేశ్‌లో మరో కేసు



**ఢాకా–నవభూమి:** ఇస్కాన్ ప్రచారకర్త, ప్రముఖ హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్‌పై బంగ్లాదేశ్‌లో మరో కేసు నమోదయింది. ఆయనతోపాటు వందలాది మంది అనుచరులపై పోలీసులు కేసులు ఫైల్ చేశారు. ఇప్పటికే దేశ ద్రోహం ఆరోపణలపై కృష్ణదాస్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా హెఫాజాత్–ఎ–ఇస్లాం కార్యకర్త ఇనాముల్ హక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్లు బంగ్లా మీడియా వర్గాలు వెల్లడించాయి. గత నెల 26న చిట్టగాంగ్ కోర్టు ప్రాంగణంలో సంప్రదాయ దుస్తులు ధరించినందుకు చిన్మయ్ కృష్ణదాస్, ఆయన అనుచరులు తనపై దాడి చేశారని ఇనాముల్ హక్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తన కుడి చేయి విరిగిందని, తలకు తీవ్రమైన గాయాలయ్యాయని తెలిపాడు. దాడిలో తీవ్ర గాయాలపాలవడంతో నాటి నుంచి చికిత్స పొందుతున్నాని, తాజాగా డిశ్చార్జ్ కావడంతో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడని ఆ కథనాలు వెల్లడించాయి. కృష్ణదాస్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నాడని, 164 మంది గుర్తించబడిన వ్యక్తులు, మరో 500 మంది వరకు గుర్తుతెలియని వ్యక్తులను నిందితులుగా పేర్కొన్నట్లు తెలిపాయి.

## కంటెయినర్‌ను ఢీకొట్టిన పికప్ వ్యాన్.. ఏడుగురు దుర్మరణం

**హత్రాస్–నవభూమిబ్యూరో:** యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హత్రాస్ జిల్లా లో ఓ కుటుంబం వెళ్తున్న పికప్ వ్యాన్‌ను భారీ కంటెయినర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ కుటుంబానికి చెందిన ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. వారిలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించారు. కాగా ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.



## వాడెవడో చందనం దొంగ.. వాడు హీరో.. పుష్ప 2 ది రూల్‌పై రాజేంద్రప్రసాద్ హాట్ కామెంట్స్

ఓ వైపు కామెడీని పండిస్తూనే.. మరోవైపు హీరోయిజాన్ని సిల్వర్ స్క్రీన్‌పై ఒకేసారి చూపించే అతి కొద్ది మంది యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ . దశాబ్దాలుగా హీరోగా అలరిస్తున్న నటకిరీటిగా పేరు సంపాదించుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ చాలా కాలం నటనకు ఆస్కారమున్న క్యారెక్టర్ రోల్స్‌లో కనిపిస్తున్నారు.
ఇటీవల కాలంలో వస్తున్న సినిమాలపై రాజేంద్రప్రసాద్ చేసిన కామెంట్స్ ఇపుడు హాట్ టాపిక్‌గా మారాయి. మ్యాగీ దర్శకత్వంలో శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ హరికథ. రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ నెల 13న డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ప్రీమియర్ కానుంది.



ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. కలియుగంలో వస్తున్న కథలు చూస్తున్నారు కదా.. నిన్న కాక మొన్న చూశాం.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ.. వాడు హీరో.. హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్నట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు.



## ఒళ్లు హూనమైనా రెండు గంటలు ఆ పని తప్పనిసరి!



రష్మిక

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హార్డ్ వర్క్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ప్రతీ సినిమాలోనూ అతడి కష్టం తెరపై కనిపి స్తుంది. అందుకే అంత పెద్ద స్టార్ అయ్యాడు. జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డులు..రివార్డులు అందుకున్నాడు. అలాగే బన్నీ మంచి ఫిట్ నెస్ ప్రియుడు కూడా. నిత్యం తనని పిట్ గా ఉండేలా చూసుకుంటాడు. క్రమం తప్పకుండా రెండు పూటలా జిమ్ చేయడం అలవాటు. అలాగే ఆహారం విషయంలోనే అంతే జాగ్రత్తలు తీసుకుంటాడు. సమయానికి తనకి కావాల్సిన ఆహారం తీసుకుంటాడు. అది అతడిలో ఉన్న గొప్ప లక్షణం. అతడిలో ఉన్న డౌన్ టూ ఎర్త్ క్వాలిటీ. ఇది అందరికీ తెలిసిందే. సాధారణంగా ఉదయం నుంచి సాయంత్ర వరకూ షూట్ లో పాల్గొంటే అలసిపోతారు .అలాంటి సమయంలో మళ్లీ జిమ్ చేయడం అన్నది సాధ్యం కాదు. కానీ బన్నీ అలాంటి టైప్ కాదు. ఎంత అలసిపోయినా? సరే సాయంత్రం ఇంటికొచ్చి రెండు గంటల పాటు జిమ్ క్రమం తప్పకుండా చేస్తాడు. ఇన్ డోర్ షూటింగ్ అయినా..ఔట్ డో ర్ షూటింగ్ అయినా జిమ్ మాత్రం మిస్ అవ్వడుట. షూటింగ్ లో ఒళ్లు హూనమైపోయినా? హెూటల్ కి వచ్చిన వెంటనే జిమ్ కి వెళ్లిపోయేవాడని రష్మిక మందన్న ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసింది. అతడిలో ఆ రకమైన డెడికేషన్ చూసి ఫిదా అయిపోయానని సంతోషం వ్యక్తం చేసింది. ఐదేళ్ల పాటు ఒకే హీరోతో కలిసి నటించడం తన కెరీర్ లో ఇదే మొదటిసారని తెలిపింది. పుష్ప మొదటి, రెండు భాగాల్లో బన్నీకి జోడీగా రష్మిక నటించిన సంగతి తెలిసిందే. రెండు సినిమాలు పాన్ ఇండియాలో బ్లాక్ బస్టర్ అయ్యాయి. ముఖ్యంగా రెండవ భాగమైతే ఇప్పుడెలాంటి దూకుడు చూపిస్తుందో తెలిసిందే.

## పుష్ప 2 బాక్సాఫీస్: సోమవారం కూడా అదే సునామీ..




అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన పుష్ప 2: ది రూల్ ఇప్పుడు హిందీ బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. సౌత్ ఇండియాలో మంచి కలెక్షన్స్ రాబడుతున్న ఈ సినిమా హిందీలో కూడా అదే స్థాయిలో దూసుకెళ్తోంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రతిరోజూ కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ, ప్రేక్షకుల హృదయాలను కట్టిపడేస్తోంది. హిందీ వెర్షన్‌లో అల్లు అర్జున్ స్టామినా ఏ స్థాయిలో ఉందో ఈ సినిమా ద్వారా మరింత క్లారిటీగా అర్ధమవుతుంది. సాంప్రదాయ చీర కట్టులో నిధి సోమవారం కూడా పుష్ప 2 తన ఉనికిని చాటుకుంది. వీకెండ్ అనంతరం కూడా ఎంత పెద్ద సినిమా అయినా డౌన్ అవుతుంది. కానీ పుష్ప రాజ్ మేనియా అసలు తగ్గడం లేదు. 5వ రోజు రూ. 48 కోట్లు నెట్ కలెక్షన్ సాధించి, హిందీ బాక్సాఫీస్‌లో నాన్ ఫెస్టివ్ సోమవారంలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అంతేకాదు, ఈ సినిమా హిందీ మార్కెట్‌లో 300 కోట్ల నెట్ వసూళ్లను వేగంగా దాటేసింది. గురువారం – 72 కోట్లు శుక్రవారం – 59 కోట్లు శనివారం – 74 కోట్లు ఆదివారం – 86 కోట్లు సోమవారం – 48 కోట్లు 5 రోజుల టోటల్ కలెక్షన్ 339 కోట్ల నెట్‌గా నిలిచింది. ఇది హిందీ సినిమా చరిత్రలో ఓ కొత్త రికార్డుని తిరగరాసినట్టే. ఇంకా, పుష్ప 2 ఉత్తర అమెరికాలో కూడా తన ప్రభావాన్ని చూపుతోంది. ఈ సినిమా అక్కడ ఇప్పటికే 10 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లను దాటేసింది. ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు పెట్టేలా చేస్తూ, ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా ఓ వైల్డ్ ఫైర్ లా దూసుకెళ్తోంది. ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ విజయపరంపర కొనసాగిస్తూ, తెలుగు సినిమాను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తోంది. అలాగే హిందీ మార్కెట్‌లో ఆడియన్స్‌ను ఎట్రాక్ట్ చేయడానికి అసలు కారణం సుకుమార్ కథనం, అల్లు అర్జున్ నటనకు ఉన్న క్రేజ్. ఫస్ట్ పార్ట్ పుష్ప: ది రైజ్‌తోనే హిందీ ప్రేక్షకుల్లో బన్నీకి మంచి గుర్తింపు లభించగా, రెండో భాగం ఆ అంచనాలను అధిగమిస్తూ అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. పాటలు, మాస్ ఎలిమెంట్స్, డైలాగులు, అల్లు అర్జున్ స్టైల్ – ఇవన్నీ సినిమా విజయానికి ప్రధాన కారణాలు. ప్రస్తుతం పుష్ప 2 అన్ని చోట్లా కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. హిందీ బెల్ట్‌లో ఈ సినిమా సాధించిన విజయాలు తెలుగు సినిమా స్థాయిని మరింత పెంచాయి. బాక్సాఫీస్‌ను ఏలుతూ, ప్రతి రోజు కొత్త రికార్డులను సెట్ చేస్తూ పుష్ప 2 దూసుకెళ్తోంది. ఇక వరల్డ్ వైడ్ గా వెయ్యి కోట్లకు ఈ సినిమా చాలా దగ్గరగా వచ్చేసింది.

## బీరు బిర్యాని జనాలు.. సిద్ధార్థ్ మళ్లీ టంగ్ స్లిప్..!



ఐతే జనం రావడం సిద్ధార్థ్ అన్నట్టుగా కామనే అయినా అవి కలెక్షన్స్ రూపంలో మారాలంటే మాత్రం అది పుష్ప 2 అయ్యుండాలని అతని మీద రివర్స్ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. ఒక సినిమా ఈవెంట్ కి జనాలు వస్తే ఆ సినిమా సక్సెస్ అవుతుందా.. అదేంటి ఈవెంట్ కి జనాలు వస్తే ఎలా రిలీజ్ తర్వాత టికెట్లు తెగి కలెక్షన్స్ వస్తేనే కదా సినిమా హిట్ అయ్యేది అనుకోవచ్చు. ఐతే పుష్ప 2 ఈవెంట్ కి జనాలు వచ్చారు.. ఆ జనాల వల్ల కలెక్షన్స్ కూడా వస్తున్నాయి. ఐతే దీనిపై కోలీవుడ్ హీరో సిద్ధార్థ్ టంగ్ స్లిప్ అయ్యాడు. రీసెంట్ గా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న సిద్ధార్థ్ పుష్ప 2 సినిమాకు బీహార్‌లో అదే పాట్నాలో జరిగిన ఈవెంట్‌కు వచ్చిన క్రౌడ్ గురించి మాట్లాడాడు.సాంప్రదాయ చీర కట్టులో నిధి ఆ సినిమాకు ఉన్న క్రేజ్ పుష్ప 1 కి వచ్చిన బజ్ చూసి అక్కడికి జనాలు వచ్చారని చెబితే సరిపోయేది అలా కాకుండా మన దగ్గర ఏదైనా కన్ స్ట్రక్షన్ వర్క్ దగ్గర జేసీబీ సౌండ్ వినిపిస్తేనే జనం ఒకచోట గుమిగూడతారని అన్నాడు. అంతేకాదు మన దేశంలో జన సమీకరణ పెద్ద విషయం కాదని జనం వస్తేనే సక్సెస్ అంటే ప్రతి పొలిటికల్ పార్టీ మీటింగ్ లో చాలా మంది జనం వస్తారని. వాళ్లందరు గెలుస్తున్నారా అని అన్నాడు సిద్ధార్థ్. అంతేకాదు బీరు బిర్యాని వల్లే జనాలు రాజకీయ సభలకు వస్తారని మనం మాట్లాడుకుంటామని అన్నారు. మన దేశంలో జనం గుముగూడటం ఒక సాధారణ విషయమని అన్నారు. ఐతే జనం రావడం సిద్ధార్థ్ అన్నట్టుగా కామనే అయినా అవి కలెక్షన్స్ రూపంలో మారాలంటే మాత్రం అది పుష్ప 2 అయ్యుండాలని అతని మీద రివర్స్ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. తన సినిమా ప్రమోషన్స్ లో ఏదో ఒక మాట అది కావాలని అంటాడో లేదా అలా ఫ్లోలో వచ్చేస్తుందో కానీ సిద్ధార్థ్ చేసే కామెంట్స్ ఒక్కోసారి ఆడియన్స్ కి రుచించవు. పాన్ ఇండియా లెవెల్ లో పుష్ప 2 చేస్తున్న సంచలనాలు చూసి కూడా సిద్ధార్థ్ ఈ కామెంట్స్ చేయడం అతని అమాయకత్వాన్ని తెలియచేస్తుంది. అంతకు ముందు కూడా తన మిస్‌యు సినిమాను పుష్ప 2 కి వన్ వీక్ బిఫోర్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేయగా వారం తర్వాత పుష్ప 2 వస్తుంది దాని గురించి మీ స్పందన ఏంటని సిద్ధార్థ్ ని అడిగితే నా సినిమా వల్ల పుష్ప 2 భయపడాలి కానీ తనకేం లేదని అన్నాడు. తీరా చూస్తే పుష్ప 2 వైబ్ చూసి సినిమా రిలీజ్ వాయి దా వేసుకున్నారు. మరి మైక్ పట్టుకుంటేనో.. ఏదో మీడియా అటెన్షన్‌ను లాగేసుకోవాలనో ఇలాంటి కామెంట్స్ చేయడం తప్ప అనవసరమైన ఇష్యూస్‌లో సిద్ధార్థ్ ఇన్వాల్వ్ అవ్వడం అతనికి అలవాటుగా మారిందని చెప్పొచ్చు.

## పుష్ప 2 కోసం జాన్వీకపూర్ ఇలా!



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో 2018లో రొమాంటిక్ డ్రామా ధడక్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి వరుసగా సినిమాల్లో నటించింది. కానీ ఈమె చేసిన ఏ ఒక్క హిందీ సినిమా బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. కానీ తెలుగులో ఈమె నటించిన మొదటి సినిమా దేవర సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఈ ఏడాది దసరా ముందు వచ్చిన దేవర సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి బుచ్చిబాబు సినిమాలో నటిస్తోంది.్ల రామ్ చరణ్ సినిమా తర్వాత అల్లు అర్జున్ సినిమాలో నటించాలని ఈమె కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. అందుకే పుష్ప 2 సినిమా కోసం చాలా పాజిటివ్ ప్రచారం చేసింది. సినిమాను చూసిన తర్వాత తన పాజిటివ్ రివ్యూ ఇవ్వడం మాత్రమే కాకుండా సినిమా చూడ్డానికి వెళ్లిన సమయంలో తీసుకున్న ఫోటోలను షేర్ చేస్తూ పుష్ప 2 స్టార్స్ అంటూ ఆ ఫోటోలను షేర్ చేసింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. జాన్వీక పూర్ పుష్ప 2 సినిమా చూడ్డానికి ఇంత స్టన్నింగ్ లుక్‌తో వెళ్లిందా అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఈమె అందానికి ఫిదా అవుతున్నారు. మొత్తానికి పుష్ప 2 పేరును ఈ ఫోటోలతో జాన్వీ కపూర్ షేర్ చేయడం ద్వారా ఎక్కువ రీచ్ వచ్చింది. ప్రస్తుతం ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. జాన్వీకపూర్ ఏ అందమైన ఫోటోలు షేర్ చేసినా ఆకట్టుకుంటాయి. ఇప్పుడు అంతకు మించి అన్నట్లుగా క్లీ వేజ్ షోతో ఆకట్టుకుంది. ఈ స్థాయి అందాల ముద్దుగుమ్మకు బాలీవుడ్‌లో సరైన హిట్ దక్కక పోవడం విడ్డూరంగా ఉంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. తక్కువ సమయంలోనే లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసినా కూడా ఈమెకు ఆశించిన స్థాయిలో సక్సెస్‌లు దక్కలేదు. కానీ ఈమెకు టాలీవుడ్‌లో సూపర్ హిట్ దక్కింది. దేవర సినిమా విడుదలకు ముందే రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న భారీ సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని దక్కించుకుంది. దేవర సినిమాలో మాదిరిగా కాకుండా ఈ సినిమాలో మంచి పాత్రలో కనిపించబోతుంది అంటూ ఆమె అభిమానులు నమ్మకంగా ఉన్నారు. 2025లో విడుదల కాబోతున్న చరణ్, జాన్వీ కపూర్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా నమ్మకంగా ఉన్నారు. ఇక చరణ్‌తో సినిమా తర్వాత తెలుగులో ఆమె చేయబోతున్న సినిమాపై క్లారిటీ లేదు. కానీ అల్లు అర్జున్ సినిమా కోసం త్రివిక్రమ్ ఆమెను సంప్రదించారని తెలుస్తోంది.

## శ్రీలంకతో సిరీస్ గెలిచి.. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి స్థానానికి దక్షిణాఫ్రికా



**గబేహా-నవభూమి:** స్వదేశంలో శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2-0తో గెలుచుకుంది. 348 పరుగుల భారీ ఛేదనలో భాగంగా ఆట చివరిరోజు ఓవర్ నైట్ స్కోరు 205/5తో బ్యాటింగ్‌కు వచ్చిన లంకేయులు.. మరో 33 పరుగులు మాత్రమే జోడించి 238కు ఆలౌట్ అయ్యారు. సఫారీ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ (5/76) లంక పనిపట్టాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వ (50) కుశాల్ మెండిస్ (46) ఔట్ అవడంతో సఫారీల విజయం ఖాయమైంది. డేన్ పీటర్సన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సౌతాఫ్రికా సారథి టెంబ బవుమాకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది.ఇక ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో సౌతాఫ్రికా అగ్రస్థానానికి చేరుకుంది. 63.33 శాతంతో దక్షిణాఫ్రికా తొలి స్థానాన్ని దక్కించుకోగా 60.71తో ఆస్ట్రేలియా రెండో స్థానాన నిలిచింది. 57.29 శాతంతో భారత్ మూడో స్థానంలో ఉంది. ఈనెలాఖరున పాకిస్థాన్‌తో సొంతగడ్డపై జరుగబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఒక్కటి గెలిచినా సఫారీలు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంటారు. భారత్ విషయానికొస్తే.. ఆసీస్‌తో ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌లలో గెలిస్తేనే మిగతా సమీకరణాలతో సంబంధం లేకుండా మూడోసారి ఫైనల్‌కు చేరుకునే అవకాశముంటుంది.

## అబు దాబి టీ10 లీగ్‌లో ఫిక్సింగ్.. అసిస్టెంట్ కోచ్‌పై ఆరేళ్ల నిషేధం



**దుబాయ్-నవభూమి:** మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిన సన్నీ ధిల్లాన్‌కు ఆరేళ్ల బ్యాన్ విధించింది ఐసీసీ. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అబు దాబి టీ10 క్రికెట్‌లో ఓ ఫ్రాంచైజీకి చెందిన మాజీ అసిస్టెంట్ కోచ్‌ను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి బహిష్కరిస్తున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి తన ప్రకటనలో తెలిపింది. యాంటీ కరప్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన 8 మందిలో అసిస్టెంట్ కోచ్ ధిల్లాన్ ఒకరు. 2021లో జరిగిన అబుదాబి టీ10 క్రికెట్ లీగ్‌లో ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ధిల్లాన్‌పై ఆరోపణలు ఉన్నాయి. అతను మ్యాచ్‌ను ప్రభావితం చేసే ప్రయత్నం చేసినట్లు అభియోగాలు నమోదు అయ్యాయి.

## ఆస్ట్రేలియా వర్సెస్ ఇండియా.. బాక్సింగ్ డే టెస్టు తొలి రోజు టికెట్లు సోల్డౌట్




**మెల్‌బోర్న్-నవభూమి:** ఆస్ట్రేలియా, ఇండియా మధ్య జరిగే బాక్సింగ్ డే టెస్టుకు చెందిన తొలి రోజు టికెట్లు పూర్తిగా అమ్ముడుపోయాయి. డిసెంబర్ 26వ తేదీన నాలుగవ టెస్టు ప్రారంభంకానున్నది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరుగుతున్న టెస్టు సిరీస్‌లో.. ఇరు జట్లు చెరో విజయాన్ని నమోదు చేశాయి. తొలి టెస్టును ఇండియా గెలుచుకోగా, రెండో టెస్టును ఆసీస్ సొంతం చేసుకున్నది. శనివారం నుంచి బ్రిస్బేన్‌లో మూడవ టెస్టు ప్రారంభంకానున్నది. అయితే మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే బాక్సింగ్ డే టెస్టుకు ప్రత్యేక క్రేజీ ఉంటుంది. ఆ టెస్టుకు చెందిన డే వన్ టికెట్లు అన్నీ అమ్ముడుపోయినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ఇవాళ ప్రకటించింది. నాన్ మెంబర్స్ కోసం డిసెంబర్ 24వ తేదీన కొన్నిటికెట్లను అమ్మకానికి రిలీజ్ చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది.అడిలైడ్ టెస్టును లక్షా 35 వేల మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా వీక్షించారు. తొలి రోజు స్టేడియానికి సుమారు 36 వేల మంది ప్రేక్షకులు హాజరయ్యారు. పెర్త్ టెస్టుకు కూడా భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరైనట్లు రికార్డులు చెబుతున్నాయి.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**